# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్




మల్లంపేట్ కేవీఆర్ వ్యాలీలో పాత నిర్మాణంపై, కొత్తగా మరో 4 అదనపు అంతస్తుల అక్రమ నిర్మాణం..




# దుండిగల్ సర్కిల్‌లో... "గ్రామపంచాయతి" నిర్మాణాలా..?

## -కేవిఆర్ వ్యాలీలో..! పాత నిర్మాణంపై అదనంగా 4 అంతస్తులు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 29:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ సర్కిల్-59లో 'అవినీతి నిరోధక శాఖ' ఆకస్మిక దాడులతో, అధికారుల అవినీతి బట్టబయలు అయింది.. టిపిఎస్ సంజునాపై సస్పెన్షన్ వేటు పడింది..! సస్పెన్షన్ సంగతి అటుంచితే..! చివరికి పలుకుబడి ఉన్న టిపిఎస్ అయినందున, పాత చోటకే బదిలీ చేసినట్లు సమాచారం.. ఇంత జరిగినా దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో కరెప్షన్ యథావిధిగా కొనసాగుతున్నట్టు వందలాది అక్రమ నిర్మాణాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి..! నిత్యం పత్రికల్లో కథనాలు వెలువడుతున్నది చూస్తున్నం.. "చింత చచ్చినా- పలుపు చావలేదనే" నానుడికి దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు అద్దం పడుతున్నారు.. దౌర్భాగ్యం ఏమిటంటే.. ఎనిమిదేళ్ళ తరువాత, జీహెచ్‌ఎంసిలో విలీనమైన దుండిగల్ సర్కిల్ పరిధిలో నేటికీ "గ్రామ పంచాయతీ" పర్మిషన్‌ల పేరిట అక్రమ కట్టడాలు వెలుస్తుండటం లంచావతారులను బహిర్గతం చేస్తోంది..! పాత నిర్మాణంపై అదనపు అంతస్తులతో జీరో పర్మిషన్- జీరో సెట్‌బ్యాకులతో ప్రమాదకర భారీ భవన నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో..! మున్సిపాలిటీలో ఓ కీలక పోస్ట్‌లో ఉన్న అధికారి పాత్ర ఉండటం చర్చనీయాంశంగా మారింది.. అదెక్కడో కాదు, ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే సర్వీస్ రోడ్డులో ఉండటం గమనార్హం..

- రోజు రోజుకూ మితిమీరి పోతున్న దుండిగల్ టౌన్‌ప్లానింగ్ కరెప్షన్..?
- అడిగేవాళ్ళు లేక..! అడ్డుకునేవాళ్ళు లేక..? బరితెగించి వ్యవహరిస్తున్న యంత్రాంగం.?
- మున్సిపల్‌గా మారి ఎనిమిదేళ్ళు గడిచినా..! కరెప్షన్ మారలేదు..?
- ఆ టౌన్‌ప్లానింగ్‌లో రాజ్యమేలుతున్న 'అధికారులు-చైన్‌మెన్'లు..
- 'ఉన్న' అధికారుల వసూళ్ళ దందా..? ఉన్నతాధికారులకు వాటాల పంపకం..?
- దుండిగల్ సర్కిల్ 'సిఎంసి' టౌన్‌ప్లానింగ్‌లో తాండవిస్తున్న అవినీతి..?
- అధికారులకు అదనపు ఆదాయ వనరులు సమకూర్చే గ్రామంలో మల్లంపేట్ కీలకం..
- దుండిగల్ పట్టణ ప్రణాళికా విభాగానికి 'గుండెకాయ'గా మల్లంపేట్..
- అప్పుడు-ఇప్పుడు అధికారమే అండగా ప్రమాదకర అక్రమ నిర్మాణాలు..

-4లో




## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

- సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ
- వీధికుక్కల సంరక్షణ, గోశాలల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చలు
- రాష్ట్రంలో చేపడుతున్న జంతు సంక్షేమ చర్యలను వివరించిన అధికారులు
- ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసి, ప్రశంసలు తెలిపిన మేనకా గాంధీ

-5 లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి



మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి స్మరించుకున్న వారాల వినోద్ కుమార్..

ఆర్‌జీకే నల్ల పోచమతల్లి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న వారాల వినోద్..

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న..! బీఆర్ఎస్ నేత వారాల వినోద్..!



అన్నదానం చేస్తున్న వారాల వినోద్ కుమార్..

- సూరారం కాలనీలోని ఆర్.జి.కే నల్ల పోచమ్మ ఆలయంలో కార్యక్రమం..
- ఆర్‌జికేలోని డాక్టర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, మార్చి 29: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలోని ఆర్.జి.కే నల్ల పోచమ్మ ఎల్లమ్మతల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత వారాల వినోద్ కుమార్ హాజరైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.. అంతకంటే ముందు ఆర్‌జికేలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు వారాల వినోద్ కుమార్ పూలమాలలు వేసి స్మరించు కున్నారు.. అనంతరం భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించిన వారాల వినోద్ కుమార్, అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.. ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొంది స్తాయని, భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు.. ఆర్‌జికే నల్ల పోచమ్మ ఎల్లమ్మతల్లి దీవెనలు కాలనీ వాసులకు ఎల్లప్పుడూ ఉంటా యని వినోద్ కుమార్ అన్నారు.. కార్యక్రమానికి విచ్చేసిన పలువురితో ఆయన కాసేపు ముచ్చటించారు.. ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు వారాల వినోద్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు.. మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు.. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వారాల వినోద్ కుమార్‌తో సమస్యలు వివరించారు.. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, తార సింగ్, వలీ భాయ్, శ్యామ్, వేణు ముదిరాజ్, సత్యనారాయణ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఆర్‌జికే కాలనీ వాసులను పలకరించిన వారాల వినోద్ కుమార్..

## దుండిగల్ డబుల్ బెడ్‌రూంల.. సమస్యలపై ఎంపీ ఈటల పర్యటన..

మౌళికవసతుల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యంపై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్..



- దుండిగల్‌లో 4,000 కుటుంబాలు, 15 వేల జనాభా..!
- మౌలిక సదుపాయాలు లేక డబుల్ ఇండ్ల సముదాయంలో అవస్థలు..
- ఇళ్ల నాణ్యతపై ఎంపి ఈటల ఆగ్రహం స్లాబ్‌లు ఊడిపడటం బాధాకరం..
- నివాసులకు, లిఫ్ట్‌లు పనిచేయక ఇబ్బందులు పడుతున్నారు..
- తాగునీరు కరువు, 135 లీటర్ల హామీ కాగితాలకే పరిమితం..!
- స్థానికులకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న పేదలు..
- సముదాయంలో నిర్మించిన షాపులు బయట వారికి ఇవ్వొద్దని డిమాండ్..
- మిషన్ భగీరథ, బస్తీదవాఖాన, స్కూల్స్ ఏర్పాటు చేయాలని ఎంపి సూచన..

-6లో




కేవిఆర్ వ్యాలీలోని అక్రమ నిర్మాణం 2025 నవంబర్ 29న ఇలా..

# దుండిగల్ సర్కిల్‌లో... "గ్రామపంచాయతీ" నిర్మాణాలా..?

## కేవిఆర్ వ్యాలీలో..! పాత నిర్మాణంపై అదనంగా 4 అంతస్తులు..



కేవిఆర్ వ్యాలీలో, గత నవంబర్‌లో మొదలై ప్రస్తుతం బయట రంగులు.. లోపల పనులు.. మరో కోణంలో దృశ్యం..

- రోజు రోజుకూ మితిమీరి పోతున్న దుండిగల్ టౌన్‌ప్లానింగ్ కరెప్షన్..?
- అడిగేవాళ్ళు లేక..! అడ్డుకునేవాళ్ళు లేక..? బరితెగించి వ్యవహరిస్తున్న యంత్రాంగం.?
- మున్సిపల్‌గా మారి ఎనిమిదేళ్ళు గడిచినా..! కరెప్షన్ మారలేదు..?
- ఆ టౌన్‌ప్లానింగ్‌లో రాజ్యమేలుతున్న 'అధికారులు-చైన్‌మెన్'లు..
- 'ఉన్న' అధికారుల వసూళ్ళ దందా..? ఉన్నతాధికారులకు వాటాల పంపకం..?

- దుండిగల్ సర్కిల్ 'సిఎంసి' టౌన్‌ప్లానింగ్‌లో తాండవిస్తున్న అవినీతి..?
- అధికారులకు అదనపు ఆదాయ వనరులు సమకూర్చే గ్రామంలో మల్లంపేట్ కీలకం..
- దుండిగల్ పట్టణ ప్రణాళికా విభాగానికి 'గుండెకాయ'గా మల్లంపేట్..
- అప్పుడు-ఇప్పుడు అధికారమే అండగా ప్రమాదకర అక్రమ నిర్మాణాలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 29:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ సర్కిల్-59లో 'అవినీతి నిరోధక శాఖ' ఆకస్మిక దాడులతో, అధికారుల అవినీతి బట్టబయలు అయింది.. టిపిఎస్ సంజునాపై సస్పెన్షన్ వేటు పడింది..! సస్పెన్షన్ సంగతి అటుంచితే..! చివరికి పలుకుబడి ఉన్న టిపిఎస్ అయినందున, పాత చోటకే బదిలీ చేసినట్లు సమాచారం.. ఇంత జరిగినా దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో కరెప్షన్ యధావిధిగా కొనసాగుతున్నట్టు వందలాది అక్రమ నిర్మాణాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి..! నిత్యం పత్రికల్లో కథనాలు వెలువడుతున్నది చూస్తున్నం.. "చింత చచ్చినా- పులుపు చావలేదనే" నానుడికి దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు అద్దం పడుతున్నారు.. దౌర్భాగ్యం ఏమిటంటే.. ఎనిమిదేళ్ళ తరువాత, జీహెచ్ఎంసిలో విలీనమైన దుండిగల్ సర్కిల్ పరిధిలో నేటికీ "గ్రామ పంచాయతీ" పర్మిషన్‌ల పేరిట అక్రమ కట్టడాలు వెలుస్తుండటం లంచావతారులను బహిర్గతం చేస్తోంది..! పాత నిర్మాణంపై అదనపు అంతస్తులతో జీరో పర్మిషన్- జీరో సెట్‌బ్యాకులతో ప్రమాదకర భారీ భవన నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో..! మున్సిపాలిటీలో ఓ కీలక పోస్ట్‌లో ఉన్న అధికారి పాత్ర ఉండటం చర్చనీయాంశంగా మారింది.. అదెక్కడో కాదు, ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే సర్వీస్ రోడ్డులో ఉండటం గమనార్హం..




దుండిగల్ సర్కిల్ మల్లంపేట్‌లో గ్రామపంచాయతీ అనుమతుల పేరిట నిర్మిస్తున్న, తాజా అక్రమ నిర్మాణం అధికారుల తీరును ప్రశ్నిస్తుంటే..! టౌన్‌ప్లానింగ్ విభాగంలో జరిగిన ఏసిబిదాడుల అనంతరం, కీలక మార్పులు చోటు చేస్తుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. దుండిగల్ సర్కిల్‌లో పనిచేస్తున్న పలు విభాగాల నుండి, 5 గురు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఎంపిక చేసి, పాత చైన్‌మెన్ ఒకరిని కలిపి మొత్తం 6 గురు నూతన చైన్‌మెన్‌లుగా నియమించారని చెబుతున్నప్పటికీ, డిప్యూటీ కమిషనర్, ఏసిపి మీడియాకు ఎలాంటి ప్రెస్‌నోట్ ఇవ్వలేదు.. ఈ ఆరుగురు తెరముందు ఉంటారని, తెరవెనుక పాత చైన్‌మెన్‌లు ఉండే విధంగా అధికారులు స్కెచ్ వేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఆరుగురిలో ఒకరు పాత చైన్‌మెన్ కాగా..! మిగతా వారు బిల్ కలెక్టర్‌లు, మున్సిపల్ రెవెన్యూ విభాగం సిబ్బందిని చైన్‌మెన్‌లుగా నియమించారు.. ఇప్పటికైనా, దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకటేష్ నాయక్, టౌన్‌ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసిపి) శ్రీనివాస్.. టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ ముఖేష్ సింగ్ స్పందించి.. సర్కిల్ పరిధిలోని, నూతన చైన్‌మెన్‌ల వివరాల ప్రెస్‌నోట్ వెల్లడించాలని పలువురు కోరుతున్నారు.

## నిస్సిగ్గుగా టౌన్‌ప్లానింగ్ సమాధానం..?

మల్లంపేట్‌లోని ఈ అక్రమ నిర్మాణం విషయంపై సంబంధిత డిప్యూటీ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ ఏసిపి, టిపిఎస్, చైన్‌మెన్‌లకు ప్రస్తుత ఫొటోలను వాట్సప్ ద్వారా పంపించి ప్రశ్నిస్తే 'నో' ఆన్సర్..! అయితే నూతనంగా నియమించిన ఇద్దరు చైన్‌మెన్‌లలో ఒకరు ఫోన్ ఎత్తకపోగా, మరొకరు మాత్రం, ఆ ఇంటి యజమాని "గ్రామపంచాయతీ పర్మిషన్"లు ఉన్నాయని అంటున్నట్లు తెలిపారు.. అయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా..! చర్యలు తీసుకోకుండా, బరితెగించి విధులు నిర్వర్తిస్తూ, మున్సిపల్ అనుమతుల్లేవని- గ్రామ పంచాయతీ పర్మిషన్‌లు అంటూ సమాధానం చెప్పడం గమనార్హం.. మరికొన్ని కట్టడాలు అధికారుల చేతివాటాన్ని ఇట్టే బట్టబయలు చేస్తోంది.. అదేంటో చూడండి.. అనుమతులు రెండంతస్తులకు తీసుకుని.. నిర్మాణాలు మాత్రం నాలుగైదు అంతస్తులు నిర్మిస్తున్నారు.. స్టిల్ట్‌లో (పార్కింగ్ స్థలంలో) కమర్షియల్ షట్టర్‌లు నిర్మించి నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నారు.. ఎలాంటి అనుమతుల్లేని మరికొన్ని కమర్షియల్ షెట్టర్ల నిర్మాణాలకు నోటీసులు జారీచేశామని చెబుతున్న టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం చర్యలకు బదులు, ముడుపులతో సరిపడుతున్నారని స్పష్టమవుతుంది.. సంబంధిత నిర్మాణాల విషయంలో, "టిజి-బిపాస్" చట్టాన్ని సైతం తొక్కిపెట్టి టౌన్‌ప్లానింగ్ 'అధికారులు-చైన్‌మెన్'లు తమ ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని ఈ అక్రమ నిర్మాణాలతో బలం చేకూరుతుంది.. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మొదలుకుని, ఏసిపి, టిపిఎస్, చైన్‌మెన్‌ల వరకు ఒకటే దందా అంటూ మున్సిపల్ ప్రజలు పెదవి విరుస్తున్నారు.. కొద్ది రోజుల క్రితమే టిపిఎస్ సంజునాపై ఏసిబి దాడుల ఉదంతం తెలిసిందే.. మరో అధికారిపై గతంలోనే ఏసిబి దాడులు జరిగిన వారు కూడా ఇక్కడ విధుల్లో ఉండటం విశేషం.. అయితే అక్రమార్జనకు దుండిగల్ సర్కిల్ కేంద్రంగా మారిందని, అవినీతి అధికారులకు అడ్డాగా తయారైందని మున్సిపల్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మరోవైపు ఏసిబి దాడులపై అధికారులకు చులకన భావం ఉందని, అందుకే అధికారుల తీరు మారడం లేదని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి..



మల్లంపేట్‌లో.. స్కూల్ నిర్వహిస్తున్న బిల్డింగ్‌పై అక్రమ నిర్మాణం..



## కేవిఆర్ వ్యాలీలో.. గ్రామ పంచాయతీ అనుమతులట..

మనది ప్రజాస్వామ్య ప్రభుత్వం అయినందునే కాబోలు..? కొందరు అధికారులు అవినీతికే ప్రాధాన్యత ఇస్తున్నారు.. ఎందుకంటే కొందరు పనికిమాలిన సిఫార్సులు చేసే రాజకీయ నాయకులు కాపాడటానికి ఉన్నారనే ధీమా..? మల్లంపేట్ రింగ్‌రోడ్డుకు సంబంధించిన సర్వీస్ రోడ్డు పక్కనే కేవీఆర్ వ్యాలీ వెంచర్ ప్లాట్‌లో ఒక పాత నిర్మాణంపై దాదాపు 4 అంతస్తులు అదనంగా నిర్మించారు.. సంబంధిత నిర్మాణంపై 2025 డిసెంబర్ 8న ఒకసారి 2026 ఫిబ్రవరి 12న మరోసారి దుండిగల్ సర్కిల్ అధికారులకి వాట్సప్ ద్వారా తెలియజేసి, ప్రశించినా చర్యలు శూన్యం..! 2026 మార్చి 28 వరకు (శనివారం) ఏకంగా నిర్మాణం తుది దశకు చేరుకుంది.. ప్రస్తుతం బయట రంగులు లోపల పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. శనివారం స్థానిక చైన్‌మెన్ వెళ్ళి ఇంటి యజమానిని ప్రశ్నించగా, తమకు మున్సిపల్ పర్మిషన్ లేదని, గ్రామ పంచాయతీ పర్మిషన్ ఉందని చెప్పారని, ఆ నూతన చైన్‌మెన్ సమాధానం విస్మయానికి గురి చేస్తోంది.. దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ అధికారుల విధులు ఏమేరకు పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తున్నారో స్పష్టమవుతుంది..




మల్లంపేట్ మాదాసు రామచంద్ర కాలనీలో, ప్రణీత్ బిల్డింగ్ వెనుకవైపు.. అదనపు అంతస్తులు..





మల్లంపేట్..



మల్లంపేట్..




మల్లంపేట్ ఎవిఆర్ ప్రహరీగోడ ఆనుకుని













మల్లంపేట్..

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ

- సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ
- వీధికుక్కల సంరక్షణ, గోశాలల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చలు
- రాష్ట్రంలో చేపడుతున్న జంతు సంక్షేమ చర్యలను వివరించిన అధికారులు
- ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసి, ప్రశంసలు తెలిపిన మేనకా గాంధీ

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు.

రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కాగా, శనివారం నగర పర్యటనలో భాగంగా మేనకా గాంధీ ఒక యానిమల్ అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం బేగంబజార్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ యానిమల్ ఆసుపత్రి పనులను పరిశీలించారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తికానుండటంపై ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.



## కేసీఆర్, హరీశ్ లను సీబీఐ ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదు?:

### కేంద్రాన్ని నిలదీసిన రేవంత్ రెడ్డి

- కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావుపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందని విమర్శ
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ సీట్లు, ఓట్లు పంచుకున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపణ
- అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే సీబీసీఐడీ విచారణకు ఆదేశించామని స్పష్టం చేసిన ప్రభుత్వం
- సలహాలిచ్చి సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటైపోయిందని ఎద్దేవా



**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం శాసనసభలో సూటిగా ప్రశ్నించారు. ఈ అంశాన్ని రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్రం వద్ద ప్రస్తావించాలని ఆయన సూచించారు. సలహాలు ఇచ్చి సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభా సంఘం (హౌస్ కమిటీ) వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. సభ సజావుగా సాగేందుకు ప్రభుత్వం ఈ డిమాండ్‌కు అంగీకరించాలని బీజేపీ సభ్యుడు వెంకటరమణారెడ్డి సూచించారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.“కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంగా మారిందని మేం మాత్రమే కాదు, దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి సహా బీజేపీ నేతలందరూ ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గట్టిగా చెప్పారు. వారి మాటలను నమ్మి మేము కేసును సీబీఐకి అప్పగించాం. కానీ నెలలు గడుస్తున్నా కేసీఆర్, హరీశ్‌రావులపై కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు” అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు, ఓట్లు పంచుకున్నాయని ఆయన ఆరోపించారు. ముందుగా కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులకు శిక్ష పడేలా చూసిన తర్వాత బీజేపీ నేతలు సలహాలు ఇస్తే బాగుంటుందని ఆయన చురక అంటించారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. “మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లోని ప్రైవేట్ పరిశ్రమల యజమానులను హరీశ్‌రావు తమ్ముడు మహేశ్‌రావు బెదిరించి ‘ధరణి’ పోర్టల్ ద్వారా వందల ఎకరాల భూమిని తన పేరు మీదకు మార్చుకున్నారు. హరీశ్‌రావు ఒప్పుకుంటే ఈ విషయంపై సభా సంఘం వేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కేటీఆర్, వెంకటరమణారెడ్డికి హరీశ్‌రావు నిజాయితీపరుడని నమ్మకం ఉంటే, ఈ విచారణకు అంగీకరించాలి,” అని సవాల్ విసిరారు.

మరోవైపు, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభను బీఆర్ఎస్ అడ్డుకోవడంపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 నుంచి జరిగిన అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే సీబీసీఐడీ విచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ప్రభుత్వమే విచారణకు ఆదేశించిన తర్వాత మళ్లీ సభా సంఘం అవసరం లేదని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.





దుండిగల్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయం నివాసులు..

మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్..

# దుండిగల్ డబుల్ బెడ్‌రూంల... సమస్యలపై ఎంపీ ఈటల పర్యటన

- దుండిగల్‌లో 4,000 కుటుంబాలు, 15 వేల జనాభా..!
- మౌలిక సదుపాయాలు లేక డబుల్ ఇండ్ల సముదాయంలో అవస్థలు..
- ఇళ్ల నాణ్యతపై ఎంపి ఈటల ఆగ్రహం స్లాబ్‌లు ఊడిపడటం బాధాకరం..
- నివాసులకు, లిఫ్ట్‌లు పనిచేయక ఇబ్బందులు పడుతున్నారు..
- తాగునీరు కరువు, 135 లీటర్ల హామీ కాగితాలకే పరిమితం..!
- స్థానికులకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న పేదలు..
- సముదాయంలో నిర్మించిన షాపులు బయట వారికి ఇవ్వొద్దని డిమాండ్..
- మిషన్ భగీరథ, బస్తీదవాఖాన, స్కూల్స్ ఏర్పాటు చేయాలని ఎంపి సూచన..

దుండిగల్, పెన్ పవర్, మార్చి 29:
మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ దుండిగల్ సర్కిల్ పరిధిలోని డబుల్ ఇండ్ల సముదాయంలో ఆదివారం పర్యటించారు.. దుండిగల్, గండి మైసమ్మ, బహదూర్‌పల్లి గ్రామాలలో డబుల్ బెడ్‌రూం కాలనీలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు భరోసా కల్పిస్తూ త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, దుండిగల్‌లోని డబుల్ బెడ్‌రూం సముదాయాల్లో 37 బ్లాకులు, సుమారు 4,000 కుటుంబాలు, 15 వేలకుపైగా జనాభా నివసిస్తున్నారని తెలిపారు.. ఇది చిన్నపాటి మున్సిపాలిటీకి సమానమైన జనాభా అయినప్పటికీ, ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.. ఇళ్ల కేటాయింపుల తర్వాత తలెత్తిన సమస్యలను ఇప్పటికే ప్రభుత్వం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు..

## మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యంపై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్..

### ప్రధానంగా త్రాగునీటి సమస్య..

తాగునీటి సమస్యను ప్రస్తావిస్తూ..! ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ప్రతి వ్యక్తికి రోజుకు 135 లీటర్ల నీరు అందాల్సి ఉండగా, ప్రస్తుతం తగినంత నీరు అందడం లేదని ఎంపి ఈటల విమర్శించారు.. ఎంపీ లాడ్స్ నిధులతో కొన్ని బోర్లు తవ్వించినప్పటికీ అవి సరిపోవడం లేదని తెలిపారు. వెంటనే మిషన్ భగీరథ నీటిని కాలనీలకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో దుండిగల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు డి.విఘ్నేశ్వర్ చారి, గిరివర్ధన్ రెడ్డి, శ్యామ్‌రావు, మల్లారెడ్డి, మల్లేష్ యాదవ్, ఆంజనేయులు, రోజా, శ్రీనివాస్ యాదవ్, భాను గౌడ్, ఆకుల విజయ్, వెంకటేష్ నాయక్, రాజకుమార్, శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీలకు చెందిన పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.



### ఉపాధి లేక ఇబ్బందులు..

దుండిగల్ సర్కిల్ పరిధిలోని 3 చోట్ల డబుల్ ఇండ్ల సముదాయంలో పర్యటించిన ఈటల రాజేందర్, నివాసితుల సమస్యలకు అడిగి తెలుసుకున్నారు.. ఈ సముదాయాలలో నివసిస్తున్న వారంతా నిరుపేదలేనని, ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడినవారని తెలిపారు. కానీ ఇక్కడ సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో తిరిగి పనుల కోసం బయటకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. డబుల్ ఇండ్లలో నిర్మించిన షాపుల కేటాయింపును బయటి వారికి టెండర్ల ద్వారా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నామని, సంబంధిత షాపులు, స్థానికులకే (డబుల్ బెడ్‌రూం సముదాయం) ఇవ్వాలని డిమాండ్ చేశారు.. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ప్రాథమిక పాఠశాలలు, బస్తీ దవాఖాన వంటి సదుపాయాలను ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు..

### అనారోగ్యానికి గురవుతున్న నివాసితులు..

ఎంపి ఈటల రాజేందర్, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నాణ్యతపై కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.. స్లాబ్‌లు ఊడిపడటం, వర్షపు నీరు ఇళ్లలోకి చేరడం, లిఫ్ట్‌లు పనిచేయక పోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు.. ఎస్టీపీల నిర్వహణ లేకపోవడంతో కాలనీల్లో మురికి నీరు పారుతూ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.. డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయంలో 3 చోట్ల విస్తృత పర్యటన చేసిన ఎంపి దుండిగల్ సర్కిల్ అధికారులు, పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గమనించారు.. మున్సిపల్ నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.. దీంతో నివాసితులు అనారోగ్యానికి గుర్రై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చినట్టు తెలిపారు..







# ఖమ్మం మంత్రులపై రెచ్చిపోయిన కోమటిరెడ్డి.. మరోసారి హాట్ కామెంట్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వం పరోక్ష విమర్శలు చేశారు. ఆదివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. మంత్రుల నియోజకవర్గాలకు మాత్రమే బిల్లులు వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అంటే మంత్రులు మాత్రమే కాదని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిధుల కోసం మంత్రుల చుట్టూ తిరగాలా? అని సీరియస్ అయ్యారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు.. ప్రభుత్వం ఏం చేసినా ఖమ్మం జిల్లాకే వెళు తున్నాయని టాక్ ఉందని హాట్ కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నట్లు.. మేము మా నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోకూడదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మునుగోడును అభివృద్ధి చేసుకుందాం అనుకుంటే ఎవరూ సహకరించడం లేదని అన్నారు.మరోవైపు.. లిఫ్టలన్నీ ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోంది. నిర్ణయాలు, క్రమశిక్షణలో కరెక్ట్‌గా ఉంది. అలాగే నియోజకవర్గాలకు కూడా నిధులు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వ పెద్దలకు రాజగోపాల్ రెడ్డి రిక్వెస్ట్ చేశారు. ముఖ్యంగా మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# 174 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల మెరిట్ లిస్ట్ రిలీజ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 174 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించిన మెరిట్ లిస్టును మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదివారం విడుదల చేసింది. గైనకాలజీ, అనస్తీషియా, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ విభాగాల్లో మొత్తం 174 పోస్టుల భర్తీకి ఈ జాబితా వెల్లడించినట్లు బోర్డు పేర్కొంది. గైనకాలజీలో 90 పోస్టులు, అనస్తీషియాలో 44, పీడియాట్రిక్స్‌లో 28, ఆర్థోపెడిక్స్‌లో 12 పోస్టులు ఉన్నాయి. మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అనంతరం సెలక్షన్ లిస్ట్ విడుదల చేస్తామని బోర్డు వెల్లడించింది. ఏప్రిల్ 1వ తేదీన హైదరాబాద్ వెంగళరావు నగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో వెరిఫికేషన్ నిర్వహించనున్నారు.

**ఏప్రిల్ 9న నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల సెలక్షన్ లిస్ట్:**
అభ్యర్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీపై మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు కీలక అప్ డేట్ ఇచ్చింది. 2312 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన ఫైనల్ మెరిట్ లిస్ట్, సెలక్షన్ లిస్ట్‌ను ఏప్రిల్ 9వ తేదీ నాటికి విడుదల చేయనున్నట్టు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానాల్లో డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు సహా ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నట్టు ఇటీవలే ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు ఫైనల్ మెరిట్ లిస్ట్, సెలక్షన్ లిస్ట్ విడుదలపై దృష్టి సారించారు.

# తెలంగాణకు రెయిన్ అలర్ట్.. రాబోయే రెండు రోజులు వడగండ్ల వాన!?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ )లో భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. రెండు రోజుల క్రితం మేఘాలు చల్లబడి పలు జిల్లాల్లో వర్షం కురిసిన విషయం తెలిసిందే. మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ తరుణంలో ఎండ వేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు తెలిపింది. (సోమవారం), (మంగళవారం) రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బలమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో ఉత్తర, పశ్చిమ, మధ్య దక్షిణ తెలంగాణ జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మారిపోనుంది. హైదరాబాద్ )తో పాటు పలు జిల్లాల్లో వడగండ్ల వాన, బలమైన గాలులు వీచే ప్రమాదముంది.

**వడగండ్ల వాన.. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు!**
అకాల వర్షాల వల్ల పంట నష్టం కలగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. కోత దశలో ఉన్న పంటలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాగే, కళ్లాల్లో ఆరబోసిన ధాన్యం తడవకుండా ఉండేందుకు సరిపడా టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలి. మార్కెట్ యార్డులకు తెచ్చిన ధాన్యాన్ని కూడా కవర్లతో పూర్తిగా కప్పి ఉంచాలని సూచించారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సమయంలో రైతులు చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు. పశువులను కూడా సురక్షితమైన షెడ్లలో ఉంచాలి. పొలాల్లోని విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరకు వెళ్లకూడదు. వడగండ్ల వాన, పిడుగులు(ప్టబఅనవతీఎశీశ్రీం) పడే ఛాన్స్ ఉన్నందున రైతులు వ్యవసాయ పొలాలు వద్దకు వెళ్లరాదని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

## డబుల్ బెడ్ రూమ్ బస్తీ బాట - బాచుపల్లిలో సమస్యల వెల్లువ...



**హైదరాబాద్ పెన్ పవర్:** బాచుపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో నివసిస్తున్న ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ ప్రజలు డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం, పార్క్ నిర్మాణం, ప్రభుత్వ పాఠశాల, బస్తీ దవాఖాన, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని కోరారు. అలాగే ఆర్టీసీ బస్సులు కాలనీ లోపలికి వచ్చేలా చూడాలని, 9వ అంతస్తులో నీటి లీకేజీ సమస్య ఉందని తెలిపారు. ముఖ్యంగా మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. తాగునీటి సమస్య అన్ని డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో ఉందని తెలిపారు. ఈ కాలనీలో సుమారు 1100 కుటుంబాలు, దాదాపు 5 వేల మంది జనాభా ఉన్నారని చెప్పారు. ప్రతి వ్యక్తికి 135 లీటర్ల నీరు అందించాలంటే రోజుకు 6.5 లక్షల లీటర్ల నీరు అవసరమని, కానీ ప్రస్తుతం సరిపడా నీరు అందడం లేదని వివరించారు. డబుల్ బెడ్ రూమ్ భవనాలపై వాటర్ ప్రూఫింగ్ పనులు చేయాలని, జనాభా ఆధారంగా ఆశ వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్లు, విద్యార్థుల కోసం ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీలో అవసరమైన అన్ని రకాల షాపులు ఏర్పాటు చేయాలని, దోమల సమస్య నివారణ కోసం పక్కనున్న చెరువును శుభ్రం చేయాలని అన్నారు. అదేవిధంగా శ్మశాన వాటిక, దేవాలయాల నిర్మాణం కూడా అవసరమని పేర్కొన్నారు. కాలనీ ప్రజలు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చిన ఆయన, నీటి సమస్య పరిష్కారానికి వెంటనే బోర్లు వేయిస్తానని హామీ ఇచ్చారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# భక్తి లేకుంటే భయమైనా ఉండాలి.. తల్లిదండ్రుల పోషణ బిల్లుపై సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లిందండ్రుల హక్కులు కాపాడాలనే ఆలోచనతోనే 'తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీతనం మరియు పర్యవేక్షణ బిల్లు-2026' బిల్లును తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భక్తితో కాకపోయినా భయంతోనైనా తల్లిదండ్రులను చూసుకోవాలనేదే మా ప్రయత్నం అన్నారు. ఇవాళ ఈ బిల్లును శాసనసభ ఆమోదించింది. ఈ సందర్భంగా జరిగిన చర్చలో మాట్లాడిన సీఎం.. పురాణాలలో మాతృ పితృ భక్తికి శ్రవణ కుమారుడి కథ అద్దం పడుతోందని తల్లిదండ్రులను కావడిపై మోసిన శ్రవణ కుమారుడిని ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రులను సేవిస్తే ఎలాంటి చట్టాలు అవసరం లేదన్నారు. శ్రీరాముడు అడవికి వెళ్లాడనే బాధతోనే దశరథుడు చనిపోయారని అన్నారు.

**రేమండ్స్ అధినేత అంశం ప్రస్తావన:**
ఈ సందర్భంగా నిన్న ముంబైలో మరణించిన ప్రఖ్యాత దుస్తుల బ్రాండ్ రేమండ్స్ మాజీ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మభూషణ్ అవార్డు గ్రహీత విజయ్ పథ్ సింఘానియా (87) అంశాన్ని సీఎం ప్రస్తావించారు. వ్యాపారవేత్తగా విజయవంతమైన జీవితాన్ని గడిపిన సింఘానియా చివరికి కొడుకు చేసిన ద్రోహంతో అనామికుడిగా తనువు చాలించాల్సి వచ్చిందని చెప్పారు. విజయ్ పథ్ సింఘానియా తన జీవితకాలపు కష్టార్జితాన్ని, సుమారు రూ. 1,000 కోట్ల విలువైన రేమండ్ సామ్రాజ్యపు వాటాలను కుమారుడు గౌతమ్ సింఘానియాకు 'గిఫ్ట్ డీడ్' ద్వారా అప్పగించిన తర్వాత ఆయన జీవితం అత్యంత విషాదకరంగా మారిందని గుర్తు చేశారు. ఆస్తి చేతికి రాగానే గౌతమ్ తన తండ్రిని నిర్లక్ష్యం చేయడమే కాకుండా, ముంబైలోని ప్రతిష్టాత్మక 'జేకే హౌస్'లో ఆయనకు దక్కాల్సిన నివాసాన్ని కూడా నిరాకరించి బయటకు పంపించేశారన్నారు. తన కారు, డ్రైవర్ సిబ్బందిని కూడా గౌతమ్ తొలగించడంతో ఆయన దక్షిణ ముంబైలో ఒక సాధారణ అద్దె ఇంట్లో నివసించాల్సి వచ్చిందన్నారు. ఒకప్పుడు విమానాలలో తిరుగుతూ అత్యంత విలాసవంతమైన జీవితం గడిపిన విజయ్ పథ్ సింఘానియా ఆస్తి మొత్తం కొడుకు పరం చేయడంతో చివరకు కనీస సౌకర్యాలు లేక, సొంత ఖర్చుల కోసం కోర్టులను ఆశ్రయించాల్సిన దుర్భర స్థితికి చేరుకున్నారన్నారు. తన ఆత్మకథ "ూఅ ×అషీఎజూశ్రీవ్వ ాఅటవ'లో ఈ చేదు అనుభవాలను వివరించారని "పిల్లలకు సర్వస్వం ఇచ్చేసి నేను పెద్ద తప్పు చేశాను, ఏ తండ్రీ నాకంటే దారుణమైన స్థితిని అనుభవించకూడదు" అని ఆయన ఆ పుస్తకంలో ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఒకవైపు ఆస్తిపాస్తులు లేకపోయినా తన భుజాలపై తల్లిదండ్రులను మోసి పుణ్యక్షేత్రాలు చూపించిన శ్రవణ కుమారుడి గాథ అజరామరమైతే.. అనామకుడిగా కన్నుమూసిన విజయ్ పథ్ సింఘానియా ఉదంతం ఆధునిక సమాజపు చీకటి కోణాన్ని ఆవిష్కరిస్తోందన్నారు.

**ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో తెచ్చాం:**
ఈ బిల్లును ఎంతో బాధ్యతతో, భావోద్వేగంతో ఆలోచన చేసి తీసుకువస్తున్నామని సీఎం చెప్పారు. తల్లిదండ్రుల పట్ల భక్తి లేని వారికి భయం కలిగించేందుకే ఈ చట్టం అని వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కల్పించే దిశగా ఇది ఒక కీలక అడుగు అన్నారు. మనిషి బంధాలు... అనుబంధాలను మర్చిపోయి చివరికి పేగు బంధాలను కూడా విస్మరించి... భౌతిక సుఖాలు, ఆర్థిక ప్రయోజనాలు, సంపద కోసం పాకులాటల్లో మునిగిపోయారన్నారు. అనాథలుగా మారిన తల్లి దండ్రులు కన్నీళ్లు పెట్టుకోవడం ఈ సమాజానికి మంచిది కాదు అన్నారు. మన దేశంలో పిల్లల సామాజిక భద్రత, మహిళల భద్రత, హక్కులకు రాజ్యాంగ రక్షణతో పాటు, అనేక చట్టాలు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (ఏ) ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత విద్య హక్కు, ఆర్టికల్ 24 ప్రకారం ప్రమాదకర పనుల్లో బాల కార్మికుల నిషేధం, అనాథలు, నిరాశ్రయ పిల్లలు, నేరాల్లో చిక్కుకున్న పిల్లల సంరక్షణ కోసం జువెనైల్ జస్టిస్ యాక్ట్ (2015), పిల్లలపై లైంగిక దాడులు, వేదింపుల నుంచి రక్షణ కోసం పోక్సో యాక్ట్ (2012) ఉంది. రైట్ టు ఎడ్యూకేషన్ యాక్ట్ (2009), 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదని చైల్డ్ లేబర్ యాక్ట్, బాల్య వివాహాల నిషేధం చట్టం, మన దేశానికి పిల్లల హక్కులు, రక్షణ విషయంలో అనేక అంతర్జాతీయ ఒప్పందాలు కూడా ఉన్నాయి. మహిళల విషయానికి వస్తే... గృహహింస నుంచి వాళ్లకు భద్రత కల్పించడం కోసం చట్టం, లైంగిక నేరాలకు సంబంధించి నిర్భయ చట్టం, వరకట్న నిషేధ చట్టం, మహిళల గౌరవం -- హక్కుల పరిరక్షణకు వృద్ధుల సామాజిక భద్రతకు సంబంధించి మన దేశంలో చట్టాలు ఉన్నాయన్నారు. పిల్లలు తమ తల్లి దండ్రులను చూసుకోవడం చట్టబద్ధ బాధ్యతగా చేస్తూ "ఝఱఅత్వఅఝఅషవ ఖఅఎ షవశ్రీఝతీవ శీట ఞుఝతీవత్ం ఖఅఎ ంవఅఱశీతీ ఎఱఅఓవఅం ఖష్ 2007" తో పాటు ఇంకా మరికొన్ని చట్టాలు ఉన్నాయి. అయినా సమాజంలో తల్లిదండ్రుల సంరక్షణ విషయంలో జరుగుతోన్న వివక్ష, నిర్లక్ష్యం మనం చూస్తున్నామన్నారు.

**అలాంటి వారిని బహిష్కరించాలి:**
బతికున్నప్పుడు గుప్పెడు మెతుకులు పెట్టని బిడ్డలు, చనిపోయాక ఆస్తుల కోసం కొట్లాడుకోవడం అత్యంత విషాదం అన్నారు. పిల్లలను కనగలం కానీ, వాళ్ల బుద్ధులను కనగలమా అని ఒక సినిమాలో డైలాగ్ ఉంటుంది. ఈ రోజు కొందరు తల్లిదండ్రుల పరిస్థితి ఇదే.
ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. లేదా ఎక్కువ మంది పిల్లలను కనే వాళ్లు. దాని వల్ల ఒకరు కాకపోయినా ఇంకొకరైనా తల్లిదండ్రుల సంరక్షణ చూసుకునే వాళ్లు. ఈ రోజుల్లో పరిస్థితులు మారాయి... కుటుంబ నియంత్రణతో ఒక్కరో ఇద్దరికో పరిమితమయ్యారు. కుటుంబం అంటే కొడుకైనా, కూతురైనా ఇద్దరూ సమానమే. ఆడబిడ్డలకు తల్లిదండ్రులకు ప్రేమ ఉన్నా... మెట్టినింటి బాధ్యతలతో ఏమీ చేయలేకపోతున్నారన్నారు. దీంతో నాకు తెలిసిన ఒక ప్రజా ప్రతినిధి తండ్రికి క్యాన్సర్ వస్తే ఆయనను చూసుకోకుండా నిర్లక్ష్యం చేశారు. ఇటీవలే ఆ తండ్రి మరణించారు. తల్లిదండ్రులను చూసుకోలేని వారిని సమాజం బహిష్కరించాలన్నారు. ఒక సామాజిక బాధ్యతగా ఈ బిల్లును తీసుకువస్తున్నామని ఈ చట్టంతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని కాదు. ఈ చట్టంతో వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించేందుకే మా ప్రయత్నం అన్నారు. ఏ తల్లి దండ్రులు అనాథలుగా ఉండ కూడదు, చివరి రోజుల్లో వాళ్ల బాగోగుల కోసం ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతో ఈ బిల్లును తెస్తున్నామని చెప్పారు.

# ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో కోత.. తెలంగాణ అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం



**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లిదండ్రుల సంరక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గట్టి హెచ్చరిక పంపింది. ఆదివారం శాసనసభలో "తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, తల్లిదండ్రుల సహాయ పర్యవేక్షణ బిల్లు-2026"కు ఆమోదం లభించింది. ఎవరైనా ఉద్యోగి తన తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారి కనీస అవసరాలను విస్మరిస్తే, వారి మొత్తం జీతం లో 15 శాతం లేదా రూ. 10,000 (వీటిలో ఏది తక్కువైతే అది) కట్ చేసి నేరుగా తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తారు. ఈ బిల్లు కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా.. ప్రభుత్వ రంగ సంస్థలు, గ్రాంట్-ఇన్-ఎయిడ్ పొందే సంస్థలు మరియు ప్రైవేటు రంగ ఉద్యోగులకు కూడా వర్తిస్తుంది. అంతేకాకుండా ప్రజాప్రతినిధులు (మీూాం, మీజం, సర్పంచ్‌లు మొదలైనవారు) కూడా దీని పరిధిలోకి వస్తారు.

**ఫిర్యాదు ఎవరికి చేయాలి?..**
నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రులు నేరుగా జిల్లా స్థాయిలో ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి (జిల్లా కలెక్టర్)కు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు అందిన 60 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ జిల్లా స్థాయి అధికారి తీర్పుపై అసంతృప్తి ఉంటే, 'వయోవృద్ధుల కమిషన్'లో అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉంది. మారుతున్న జీవనశైలి కారణంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై, వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఒంటరివారవుతున్నారని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. "తల్లిదండ్రులు భారతీయ కుటుంబ వ్యవస్థలో విడదీయలేని భాగం. వారిని గౌరవంగా చూసుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత. ఈ చట్టం ద్వారా ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెరగడమే కాకుండా, సమాజంలో ఒక మంచి మార్పు వస్తుందని ఆశిస్తున్నాం," అని ప్రభుత్వం పేర్కొంది. తల్లిదండ్రుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారికి ఈ బిల్లు ఒక గుణపాఠం అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కొంప ముంచావు హరీశా.. గులాబీ నేతల అక్రోశం?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఒక ఆసక్తికర సన్నివేశానికి తెలంగాణ అసెంబ్లీ వేదికగా మారింది. టీ20 క్రికెట్ మ్యాచ్ కు తీసిపోని మలుపులు శనివారం అసెంబ్లీ సమావేశాల్లో చోటు చేసుకున్నాయి. ఏం ప్లాన్ చేసుకొని వచ్చారో కానీ హరీశ్ రావు.. అధికారపక్షానికి పగలే చుక్కలు కనిపించేలా మంత్రి పొంగులేటి కుటుంబ మైనింగ్ యవ్వారం మీద ఘాటైన వాదనను వినిపించారు. ఉత్త మాటలు కాదు ఆధారాలు కూడా ఉన్నాయంటూ ఆయన పలు డాక్యుమెంట్లు చూపిస్తూ.. తన పదునైన వాదనను వినిపించటం మొదలు పెట్టారు. సభలో ఉన్న కాంగ్రెస్ మంత్రులు ఎవరూ కూడా హరీశ్ రావు వాదనకు ధీటుగా కౌంటర్ ఇచ్చేందుకు తెగ ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేని పరిస్థితి. ఇటీవల కాలంలో విపక్ష నేత వాదనకు అధికారపక్షం ఇంతలా తేలిపోవటం.. కళ్ల ముందే విపక్ష అధికృత కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న పరిస్థితి. ఇలాంటి వేళ.. మంత్రి పొంగులేటికి తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనట్లుగా కనిపించింది. దాదాపు గంటన్నరకు పైగా సాగిన ఈ వ్యవహారం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోకి అడుగు పెట్టిన పది నిమిషాలకు సీన్ మారింది. అప్పటివరకు హరీశ్ రావు వాదనకు తిరుగులేదన్నట్లుగా సాగిన దానికి భిన్నంగా.. సీఎం రేవంత్ ఎదురుదాడి మొదలైంది. మంత్రి పొంగులేటి ఒక్కరి అంశాన్నే హరీశ్ రావు నమ్ముకొని సభలోకి రావటం.. అందుకు భిన్నంగా సీఎం రేవంత్ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మైనింగ్ వ్యవహారంలో ఎంతమంది గులాబీ నేతల పాత్ర ఉందన్న విషయాన్ని చెప్పేలా తన వాదనను వినిపించారు. అప్పటికప్పుడు బీఆర్ఎస్ కు చెందిన నేతలు.. వారికి ఉన్న మైనింగ్ సంస్థల పేర్లు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి సుపరిచితమయ్యేలా సీఎం తన వాదనను వినిపించారు. అప్పటివరకు దాడి చేయటం హరీశ్ వంతు.. ఆ మాటల దెబ్బలకు కాచుకునే ఆత్మరక్షణ విధానాన్ని కాంగ్రెస్ మంత్రులు అనుసరిస్తే.. సీఎం రేవంత్ పుణ్యమా అని.. ఎదురుదాడి ముఖ్యమంత్రిది అయితే.. ఆత్మరక్షణలోకి హరీశ్ అండ్ కో వెళ్లారు. మంత్రి పొంగులేటి అండ్ ఫ్యామిలీ వాదనకు ప్రతిగా ఈ అంశాన్ని తెర మీదకు తీసుకొచ్చిన హరీశ్ రావు, ఆయన సోదరుడు మొదలు కొని మైనింగ్ శాఖను ఐదేళ్లు నిర్వహించిన కేటీఆర్ మొదలు.. పలువురు నేతల తీరును.. వారి ఘనకార్యాలు ఎంత భారీగా ఉన్నాయో తెలుసా అధ్యక్షా? అన్నట్లుగా సీఎం రేవంత్ వాదనలతో సీన్ పూర్తిగా మారిపోయింది. అప్పటివరకు విచారణకు ఆదేశిస్తారా? ఆ ధైర్యం ఉందా? అంటూ విరుచుకుపడుతున్న హరీశ్ సవాల్ కు అంతే ధీటుగా స్పందించిన సీఎం రేవంత్ బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో అమలు చేసిన మైనింగ్ పాలసీ మొదలు.. వివిధ ఆరోపణలు ఉన్న వారందరిపైనా సీబీసీఐడీ విచారణ చేపడతామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ మాట గులాబీ నేతలకు కొత్త గుబులుగా మారింది. అధికారపక్షానికి దెబ్బేయటమే లక్ష్యంగా మొదలైన హరీశ్ వాదన.. చివరకు తమకే భారీ దెబ్బగా మారటాన్ని గులాబీ నేతలు జీర్ణించుకోలేని పరిస్థితి. ఏదో అనుకుంటే మరేదో చేశావేంటి హరీశా? అంటూ బీఆర్ఎస్ నేతలు గుసగుసలు ఇప్పుడు ఆ పార్టీలో కొత్త చర్చకు తెర తీశాయి. ఇదంతా చూసిన ఒక సీనియర్ బీఆర్ఎస్ నేత తన సన్నిహితులతో చెప్పిన మాటను ఇక్కడ ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. సీఎం రేవంత్ ను ఎప్పుడైతే మా వాళ్లు తక్కువగా అంచనా వేయటం మానేస్తారో.. అప్పుడు మార్పు వస్తుంది. అలా జరగనంత కాలం మాకు ఇలాంటి దిమ్మ తిరిగే దెబ్బలు.. షాకులు తప్పవు. నిజమే కదా? ప్రత్యర్థిని చులకన చూడటం.. చిన్నోడిలా భావించే తీరును కేటీఆర్.. హరీశ్ లు ఎప్పుడు మార్చుకుంటారో?

# ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ఎందుకు రావాల్సి వచ్చింది...వెరీ ఇంట్రెస్టింగ్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ ఎన్టీఆర్ విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు. సినీ రంగంలో రారాజు. ఆయన వేసిన పాత్రలు కానీ ఆయన తీసిన సినిమాలు కానీ ఎవర్ గ్రీన్. అన్ని తరాలకు ఆదర్శప్రాయం. ఆయన లాంటి నటుడు మళ్ళీ పుడతాడా అంటే ఎవరూ చెప్పలేరు. కేవలం నటుడిగానే కాదు, దర్శకత్వం, కథ, స్క్రీన్ ప్లే ఇలా అనేక విషయాల్లో ఎన్టీఆర్ అందె వేసిన చేయి. సినీ నిర్మాణంలోనూ ఆయనకు పట్టుంది. నష్టాలు చూడని మంచి నిర్మాతగా పేరుంది. రామారావు సినిమాలు సొంతంగా తీసినా అధిక ఖర్చు హై బడ్జెట్ మోజులకు ఎన్నడూ పోలేదు, ప్రేక్షకుల అభిరుచిని గమనిస్తూనే ప్రయోగాలు చేశారు తన అభిరుంచిని కూడా అందులో రంగరించి చూపించారు.

**న్యూస్ పేపర్ కూడా వద్దు :**

ఇక ఎన్టీఆర్ గురించి ఆ రోజుల్లో ఎరిగిన వారు నటించిన నటులు చెప్పేది ఏంటి అంటే ఆయన మూడు షిఫ్టులు పనిచేసేవారు. ఎంతో బిజీగా ఉండేవారు. సెట్స్ లో ఆయన కనీసం న్యూస్ పేపర్ కూడా చూసేవారు కాదు, రాజకీయాల గురించి ఒక్క మాట మాట్లాడేవారు కాదు, ఆ మాటకు వస్తే అప్పట్లో మద్రాసులో సినీ పరిశ్రమ ఉండేది. హైదరాబాద్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది. అయినా రామారావు పెద్దగా రాజకీయ ప్రముఖులను కలిసిన దాఖలాలు అయితే లేవు. ఇక తన సెట్స్ లో ఎవరైనా రాజకీయాల గురించి మాట్లాడినా ఆయన సినిమా డైలాగుల పేపర్ వల్లె వేయమనేవారు తప్పించి రాజకీయాలు మనకెందుకు బ్రదర్ అని సరిపుచ్చేవారు అని నాటి జ్ఞాపకాలను చెప్పే వారు అంటారు.

**అలా బీజం పడిందా :**

అయితే మద్రాస్ లో ఉండే ఎన్టీఆర్ కి తమిళ సినీ ఆరాధ్య దైవం ఎంజీఆర్ తో మంచి స్నేహం ఉంది. ఎంజీఆర్ డీఎంకేలో కీలక నేతగా ఉంటూనే సినిమాల్లో నటించేవారు. డీఎంకేతో కరుణానిధితో విభేదాల వల్ల ఎంజీఆర్ సొంతంగా అన్నా డీఎంకేను స్థాపించి 1976లో తొలిసారి తమిళనాడులో అధికారం చేపట్టారు. అలా ఆయన ముఖ్యమంత్రి అయన సీఎం అవడంతో రామారావుకు కొంత మేర రాజకీయ వాసనలు తగిలాయని చెప్పవచ్చు. ఇక 1977లో దివిసీమ ఉప్పెన వచ్చింది. ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో సంభవించిన ఈ ప్రళయంలో వందలాది మంది మరణించారు, వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. లక్షాలాది మంది మీద తీవ్ర ప్రభావం చూపించింది. దాంతో దివి సీమను పునరుద్ధరించేందుకు తన తోటి సినీ కళాకారులతో ఎన్టీఆర్ కలసి విరాళాలు పోగు చేశారు. ఆంధ్ర నాట ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. అలా రామారావు దివిసీమ పెను విపత్తుని చూసి ద్రవించిపోయారు. బహుశా ఆనాడు ఆయనలో మొలకెత్తిన ఒక భావన ప్రజా సేవ చేయాలని అన్నది వచ్చి ఉండొచ్చు అంటారు.


**దృఢ సంకల్పంతో :**

ఇక 1978 నాటికి కేంద్రంలో ఇందిరా గాంధీ పాలన ముగిసి జనతా ప్రభుత్వం వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆ సమయంలో చాలా మంది మిత్రులు శ్రేయోభిలాషులు ఎన్టీఆర్ ని రాజకీయాల్లోకి రావాలని కోరారని చెబుతారు. అయితే రామారావు దానిని సున్నితంగా తిరస్కరించినట్లుగా చెబుతారు. తాను సినిమాల్లో బిజీగా ఉన్నాను అని ఆయన చెబుతూ తప్పుకున్నారు. అలా 1978లో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఇక ఆ ప్రభుత్వంలో వరసగా ముఖ్యమంత్రులను మార్చేస్తూ పోయారు. అలా ఎన్టీఆర్ కి గుంటూర్ లో రూమ్మేట్ గా ఉన్న భవనం వెంకట రాం సీఎం అయ్యారు. ఆయన ప్రమాణానికి మద్రాస్ నుంచి ప్రత్యేకంగా పనిగట్టుకుని హైదరాబాద్ రాజ్ భవన్ కి ఎన్టీఆర్ రావడం ఆనాడు అతి పెద్ద సంచలనంగా మారింది. దానికి కారణం రామారావుకు రాజకీయాలు అంటే అనాసక్తి అని అప్పటికే అంతా విని ఉండడం. ఇది జరుగుతున్న టైంలోనే సర్దార్ పాపారాయుడు మూవీలో ఎన్టీఆర్ నటించడం అందులో అల్లూరి సీతారామరాజు పాత్రను ఒక ప్రత్యేక సందర్భంలో పోషించడంతో ఆయనలో ఒక దృఢ సంకల్పం ఏర్పడింది. తాను ప్రజా సేవ చేయాలని కూడా బలమైన భావన కలిగింది అని అంటారు. అది ఆయన స్వయంగా ఊటీ షూటింగ్ లోనే నాటి సినీ పాత్రికేయులకు చెప్పారు కూడా.

**సింపుల్ గా ప్రకటన :**

ఇక 1982 మార్చి 29. చాలా సింపుల్ గా మద్రాస్ నుంచి రామారావు విమానాశ్రయం చేరుకుని హైదారాబాద్ కి వచ్చారు. అక్కడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అతి కొద్ది మంది మిత్రుల సమక్షంలో తన పార్టీ పేరుని ప్రకటించారు. ఆ సమయం సాయంత్రం. అప్పట్లో మీడియా మాధ్యమం అంటే ఆకాశవాణి మాత్రమే. ఎన్టీఆర్ తెలుగుదేశం పేరుతో పార్టీ ప్రకటన ఆ రోజు సాయంత్రం ఆరుంపావు ప్రాంతీయ వార్తలలో ప్రసారం అయింది. అంతే అది అతి పెద్ద సంచలనంగా మారింది. అంతే జాతీయ స్థాయిలోనూ ప్రకంపనలు రేపింది. అది మొదలు తొమ్మిది నెలల పాటు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్టీఆర్ చైతన్య రథం మీద నిర్వహించిన యాత్ర టీడీపీ ఘన విజయానికి జైత్ర యాత్రగా మారింది. ఒక ప్రాంతీయ పార్టీగా పురుడు పోసుకున్న టీడీపీ సాధించిన విజయాలు ఎన్నో. రికార్డులు ఎన్నో. సంచలనాలు ఎన్నో. ఎన్టీఆర్ అన్న మూడు అక్షరాలు టీడీపీకి ఈ రోజూ తారక మంత్రంగా మారి నడిపిస్తున్నాయన్నది అతిశయోక్తి కాదు, అక్షర సత్యం.

# ఏపీలో ఐఏఎస్ అధికారులకు బదిలీలు.. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం




**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు వంటి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఆ జిల్లాలకు ప్రస్తుతం కలెక్టర్లుగా ఉన్న అధికారులను బదిలీ చేశారు. కొందరికి పదోన్నతులు కల్పించి కొత్త పోస్టుల్లో నియమించారు. ఈ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని సీఎస్ వెల్లడించారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ను బదలి చేసి, ఆయన స్థానంలో విశాఖ కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను నియమించారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గా ముట్టింబాకు అభిషిక్త్ కిషోర్ ను నియమించారు. ఇక గుంటూరు జిల్లా కలెక్టర్ గా సమర్థంగా పనిచేస్తు ప్రభుత్వ అభినందనలు అందుకున్న తమీమ్ అన్సారియాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టరుగా నియమించారు. గుంటూరు కలెక్టర్ గా సి.ఎం. సాయికాంత్ వర్మ ను నియమించారు.ఇక అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరుగా డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతికి పదోన్నతి కల్పించారు. ఇక ప్రస్తుతం కలెక్టర్లుగా ఉన్న సగిలి షాన్ మోహన్ ను ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఈడీబీ) సీఈఓగా నియమించారు. అదేవిధంగా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ ను ఏపీ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి స్థానంలో ప్రస్తుతం ఎవరినీ నియమించలేదు. కొత్తవారిని నియమించే వరకు ఆ జిల్లా కలెక్టర్ కే జేసీగా ఎఫ్.ఎ.సి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశించింది.ప్రభుత్వం చేపట్టిన తాజా బదిలీలు విస్తృత చర్చకు దారితీశాయి. ముఖ్యమైన జిల్లాలకు కలెక్టర్లను మార్చడం ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. ప్రధానంగా విశాఖ, గుంటూరు కలెక్టర్లను మార్చడమే చర్చకు కారణమవుతోంది. ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న విశాఖకు హదీంద్ర ప్రసాద్ కలెక్టరుగా ఉన్నారు. ఆయనను మార్చి వేరొకరికి బాధ్యతలు అప్పగించడం వెనుక పరిపాలన కారణాలు ఉన్నాయా? లేక వేరే అంశాలు ఏమైనా ఉన్నాయా? అన్న చర్చ జరుగుతోంది. మరోవైపు గుంటూరు కలెక్టరుగా రాజధాని ప్రాంతాన్ని పర్యవేక్షిస్తున్న తమీమ్ అన్సారియాను తప్పించారు. అయితే ఆమెకు అంతకంటే కీలకమైన బాధ్యత అప్పగంచడం విశేషంగా వ్యాఖ్యానిస్తున్నారు

## తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్.. ఆధార్ కార్డు లేకున్నా బస్సుల్లో ప్రయాణం!



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర సామాజిక, ఆర్థిక ముఖచిత్రంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రారంభమైన ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళల రవాణా ఛార్జీల మొత్తం నేటితో రూ.10,000 కోట్ల మార్కును చేరుకుందని [illegible] అధికారికంగా ప్రకటించింది. 2023 డిసెంబర్ 9న పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు (29.03.2026) (సుమారు 28 నెలల కాలంలో) రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 290 కోట్లకు పైగా జీరో (ఉచిత ప్రయాణం) టికెట్లను మహిళా ప్రయాణికులు వినియోగించుకున్నట్లు రవాణా శాఖ ఎండీ వై.నాగిరెడ్డి తెలిపారు. గతంలో రవాణా ఛార్జీల కోసం నెలకు సగటున రూ. 1,500 నుండి రూ. 2,500 వరకు వెచ్చించే సామాన్య, మధ్యతరగతి మహిళలు, విద్యార్థినులు, కూలీలు ఇప్పుడు ఆ మొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారని, ఈ పొదుపు మొత్తం రాష్ట్రవ్యాప్తంగా రూ. 10,000 కోట్లకు చేరడం మహిళల ఆర్థిక స్వావలంబనకు నిదర్శనంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

**10 వేల కోట్లు ఆదా..**

మహాలక్ష్మి అమలు తరువాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని, పథకం రాకముందు 40 శాతంగా ఉన్న మహిళల వాటా, ప్రస్తుతం 67 శాతానికి పైగా నమోదవుతోందని, ప్రతిరోజూ సగటున 35 లక్షల మందికి పైగా మహిళలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నట్లు ఎండీ వెల్లడించారు. మహిళలు ఉచితంగా ప్రయాణించిన టిక్కెట్ల విలువను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ రూపంలో ఆర్టీసీకి చెల్లిస్తోంది. తద్వారా ఆర్టీసీ ఆర్థిక బలోపేతం, సిబ్బంది జీతభత్యాలు, ఇతర నిర్వహణ ఖర్చులకు ఈ నిధులు కొంత వెసలుబాటును కల్గిస్తున్నాయని ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం ప్రారంభమైందని, ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి ద్వారా ఇప్పటి వరకు దాదాపు 290 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకొని మహిళలు 10వేల కోట్లు ఆదా చేసుకున్న సందర్భంగా మహిళలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

**290 కోట్ల ఉచిత ప్రయాణాలు..**

అనతి కాలంలోనే 290 కోట్ల ఉచిత ప్రయాణాలతో 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్న మహిళా ప్రయాణికుల కోసం నిరంతరం కృషి చేస్తున్న టీజీఎస్ ఆర్టీసీ సిబ్బందికి మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు. మహాలక్ష్మి ద్వారా మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొని నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఉచితంగా ప్రయాణం చేస్తూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. మహిళలు చిన్న చిన్న గ్రామాల నుండి పట్టణాలకు వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారని, గ్రామాల నుండి నాణ్యమైన వైద్యం కోసం హైదరాబాదులో చికిత్స చేసుకుంటున్నారని, కుటుంబంతో కలిసి దేవాలయాలకు వెళ్తున్నారని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**"స్మార్ట్ కార్డుల" జారీ..**

మహాలక్ష్మి పథకాన్ని మరింత సరళతరం చేసేందుకు, కచ్చితమైన గణాంకాల కోసం త్వరలో చిప్ ఆధారిత స్మార్ట్ కార్డుల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎండీ నాగిరెడ్డి చెప్పారు. ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరం లేకుండానే స్మార్ట్ కార్డులు ద్వారా మహిళల ఉచిత ప్రయాణం చేసేందుకు ఈ విధానం ఎంతగానో దోహదపడనుందని, పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతోందని ఎండీ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళలకు గౌరవప్రదమైన, సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో భాగస్వాములైనందుకు [illegible] గర్విస్తోందని సంస్థ వీసీ అండ్ ఎండీ వై.నాగిరెడ్డి అన్నారు. ఈ పథకం విజయవంతానికి సహకరిస్తున్న ప్రయాణికులకు, నిధులు విడుదల చేస్తున్న ప్రభుత్వానికి సంస్థ తరపున కృతజ్ఞతలు చెప్పారు. ఈ పథకం పల్లెవెలుగు (3278), డిస్ట్రిక్ట్ ఎక్స్ప్రెస్ (2039), సిటీ ఆర్డినరీ (1829) మరియు సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్ (1044) బస్సులలోని మొత్తం బస్సులలో 81% వర్తిస్తుందని వివరించారు. బాలికలు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉత్తమ, ఉన్నత విద్యను అభ్యసించేందుకు బాలికలకు ఈ ఉచిత ప్రయాణం ఎంతో దోహదపడుతుందని, తెలంగాణలోని ప్రతి మహిళలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా పది వేల కోట్ల రూపాయల రవాణా ఛార్జీలను ఆదా చేసుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తోందని అభివర్ణించారు. ఇది కేవలం ఉచిత ప్రయాణం కాదు, రాష్ట్ర ప్రగతిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే ఒక మహా యజ్ఞమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సహాయ, సహకారాలతో సంస్థ అభ్యున్నతి సాధ్యమవుతుందని, ప్రయాణికులు ప్రజా రవాణా వ్యవస్థను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

## 104 సర్వీస్ ఉద్యోగులకు రూ.20.05 కోట్లు పెండింగ్ వేతనాల విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:** 104 సర్వీస్ ఉద్యోగులకు రూ.20.05 కోట్లు పెండింగ్ వేతనాలను ప్రభుత్వం విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. విరీడిప్లాయ్‌మెంట్ ద్వారా పోస్టింగ్స్ కల్పించినందుకు సెంట్రల్ కమిటీ తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ ప్రభుత్వ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఐక్యతే అభివృద్ధికి మూలం : ఎంపీ రఘునందన్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐక్యతే అభివృద్ధికి మూలమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా బసవ భవనం నిర్మాణానికి సంబంధించి మరో ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి సహకారం అందిస్తానని తెలిపారు. సమాజ ఐక్యతే అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శైవ సంప్రదాయాలకు ప్రతీక అయిన బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో భవన నిర్మాణానికి కేటాయించిన భూమిపై కూడా ఎంపీ స్పష్టత ఇచ్చారు. భూమికి సంబంధించిన లీగల్ అంశాలు పరిశీలించి, భవన నిర్మాణం పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మరెల్లి అడవప్ప, వెన్న చక్రేశ్వర్, అశోక్, మహిళా విభాగానికి చెందిన అరుణ, శారద, కోశాధికారి సంతోష్ పాటిల్, అణిశెట్టి జయప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి శరత్ బాబు, మీడియా ఇన్‌చార్జ్ మల్లేశం, మండల తాలూకా అధ్యక్షులు శివకుమార్, నాగేశ్వర్, సతీష్ పాటిల్, మాటూరి సంతోష్, ప్రసాది రవిశంకర్, నవీన్, వీరశైవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## మెట్రో నగరంలో ఆ పనికోసం పోస్టర్లు.. నగరం నిండా అవే.. ఓ ఇన్ ఫ్లూయెన్సర్ ఏం చేశాడంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కోల్‌కత్తా వీడియో చూస్తుంటే ఒక రకమైన దిగ్భ్రాంతి కలగడం సహజం. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్ల పక్కన గోడలపై 'బాడీ మసాజ్' పేరుతో వెలుస్తున్న పోస్టర్లు, వాటి వెనుక జరుగుతున్న చీకటి వ్యాపారాలు పట్టణ నాగరికతలోని మరో క్రూరమైన కోణాన్ని బయటపెడుతున్నాయి. అయితే, ఇలాంటి ఘటనలను కేవలం స్త్రీవాదం లేదా ఆధునిక విలువల తప్పిదాలుగా చూడడం అనేది సమస్యను తప్పుదారి పట్టించడమే అవుతుంది. ఇది కేవలం నైతికతకు సంబంధించిన అంశం మాత్రమే కాదు, చట్ట అమల్లో ఉన్న లోపాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల కలయిక. ఈ షాకింగ్ స్ట్రీట్ రియాలిటీ, దాని వెనుక ఉన్న సామాజిక కోణాన్ని పరిశీలిస్తే..

**కోల్‌కతా వీడియో సంచలనం**

ఇటీవల వెలుగులోకి వచ్చిన ఈ వీడియోలో కోల్‌కతా వీధుల్లోని గోడలపై అంటించిన పోస్టర్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వీడియో తీసిన వ్యక్తి ఆ పోస్టర్లపై ఉన్న నంబర్‌కు ఫోన్ చేసినప్పుడు, అది కేవలం బాడీ మసాజ్ మాత్రమే కాదని, అంతకు మించిన 'అదనపు సేవలు' అందుబాటులో ఉన్నాయని అవతలి వ్యక్తి సూచించడం గమనార్హం. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను బహిరంగంగా పోస్టర్ల ద్వారా ప్రచారం చేయడం చట్టం పట్ల భయం లేకపోవడాన్ని సూచిస్తోంది. ఇది పట్టణ పాలన, పోలీసుల నిఘా వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది.

**స్త్రీవాదం vs చట్టవిరుద్ధ పద్ధతులు**

ఈ తరహా సంఘటనలను చాలా మంది స్త్రీవాదం లేదా ఉదారవాద విలువలతో ముడిపెడుతున్నారు. కానీ ఇది ఎంతవరకు సమంజసం? స్త్రీవాదం అంటే మహిళల హక్కులు, సమానత్వం కోసం పోరాడడం. కానీ వ్యవస్థీకృత వ్యభిచారం లేదా మహిళలను ఒక వస్తువుగా చూసే ఇలాంటి వ్యాపారాలు స్త్రీవాదానికి పూర్తిగా వ్యతిరేకం. ఇలాంటి పోస్టర్లు వెలవడానికి కారణం అమలులో ఉన్న అంతరాలు నిరుద్యోగం, పేదరికం, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనలే ఇలాంటి చీకటి వ్యాపారాలకు ఇంధనంగా మారుతున్నాయి. దీనిని ఒక భావజాలంతో ముడిపెట్టడం వల్ల అసలు సమస్య పక్కదారి పట్టే ప్రమాదం ఉంది.

**భారతదేశంలో చట్టపరమైన చిక్కులు**

మన దేశంలో వ్యభిచారం అనేది ఒక సంక్లిష్టమైన చట్టపరమైన చట్రంలో ఉంది. వ్యక్తిగతంగా ఈ వృత్తిలో ఉండడం చట్టవిరుద్ధం కాకపోయినప్పటికీ, బహిరంగంగా కస్టమర్లను పిలవడం, బ్రోతల్ హౌస్ నిర్వహించడం, వ్యవస్థీకృత నెట్‌వర్క్ నడపడం అనేవి కఠినమైన శిక్షలు పడే నేరాలు. కోల్‌కతా వీధుల్లో కనిపించే పోస్టర్లు ప్రత్యక్షంగా 'పబ్లిక్ సొలిసిటింగ్' కిందికే వస్తాయి. ఇవి చట్టపరమైన పరిమితులను ఉల్లంఘిస్తున్నా, అధికారుల కళ్లు గప్పి ఇవి ఎలా కొనసాగుతున్నాయనేది ప్రశ్నార్థకం.

**నియంత్రణ, జవాబుదారీతనం**

ఇలాంటి ధోరణులను అరికట్టాలంటే కేవలం చర్చలు సరిపోవు, కఠినమైన చర్యలు అవసరం. పట్టణ ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు, పోలీసు పెట్రోలింగ్ పెంచడం ద్వారా ఇలాంటి పోస్టర్లు అంటించే వారిని గుర్తించవచ్చు. ఆ పోస్టర్లపై ఉన్న ఫోన్ నంబర్ల ఆధారంగా సైబర్ క్రైమ్ పోలీసులు ఆ నెట్‌వర్క్‌లను ఛేదించవచ్చు. సామాన్యులు కూడా ఇలాంటి వాటిని ప్రోత్సహించకుండా, బాధ్యతాయుతంగా అధికారులకు సమాచారం అందించాలి. నియంత్రణ, జవాబుదారీతనం పెరిగినప్పుడే వీధులు సురక్షితంగా మారుతాయి.

**పట్టణ పాలనపై ఒత్తిడి**

హైదరాబాద్, కోల్‌కతా లేదా ముంబై వంటి నగరాలు వేగంగా విస్తరిస్తున్న కొద్దీ, అక్కడ పర్యవేక్షణ కష్టమవుతోంది. నగరాలకు వలస వచ్చే యువత లేదా ఒంటరిగా ఉండేవారిని లక్ష్యంగా చేసుకొని ఇలాంటి సేవలు పుట్టుకొస్తున్నాయి. ఉదారవాద విలువలు అంటే స్వేచ్ఛ మాత్రమే కాదు.., బాధ్యత కూడా. బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరమైన లేదా చట్టవిరుద్ధమైన ప్రచారాలను అడ్డుకోవడం నగర పాలక సంస్థల ప్రాథమిక బాధ్యత. ఇది కేవలం నైతిక సమస్య మాత్రమే కాదు, నగర భద్రతకు సంబంధించిన విషయం. కోల్‌కతా వీధుల్లోని ఆ పోస్టర్లు మన వ్యవస్థలోని లోపాలకు నిలువుటద్దం. దీనిని ఏదో ఒక ఆధునిక భావజాలానికి ఆపాదించి చేతులు దులపుకోవడం కంటే, క్షేత్ర స్థాయిలో చట్టాన్ని ఎలా అమలు చేయాలో ఆలోచించడం ముఖ్యం. అర్థవంతమైన సామాజిక మార్పు అనేది కేవలం విలువల గురించి మాట్లాడటంలో లేదు, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునే బలమైన వ్యవస్థను నిర్మించడంలో ఉంది. సమతుల్య అవగాహనతోనే ఇలాంటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగలం.

## సిట్టింగులకే 90 శాతం సీట్లు.. స్టాలిన్ 'విజయ' వ్యూహం!

**హైదరాబాద్ పెన్ పవర్:** సిట్టింగులకు టికెట్లు ఇవ్వడాన్ని అధికార పార్టీలు దాదాపు నిరాకరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. వారిపై అవినీతి మరకలు పడ డం కానీ.. లేదా ప్రజలకు అందుబాటులో లేరన్న వాదన కానీ.. ఇలా అనేక కారణాలతో సిట్టింగు ఎమ్మెల్యేలకు టికెట్లు నిరాకరి స్తున్నారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీలైతే మార్పు దిశగా అడుగులు వేస్తున్నాయి. గతంలో ఏపీ సీఎం జగన్.. తన పార్టీకి చెందిన వారిలో సగం మందికి టికెట్లు నిరాకరించారు. తద్వారా.. వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించి.. విజయం దక్కించుకునేందుకు అవకాశం ఉంటుందని భావించారు. కానీ..ఈ వ్యూహం బెడిసి కొట్టింది.పోనీ.. సిట్టింగులకే అవకాశం ఇచ్చిన తెలంగాణలోనూ కేసీఆర్ ఇదే దెబ్బతిన్నారు. సిట్టింగు ఎమ్మెల్యేలను మార్చాలని వచ్చిన అనేక సిఫారసులను అప్పట్లో కేసీఆర్ తోసిపుచ్చారు. అంతేకాదు.. సిట్టింగులకు టికెట్లు ఇవ్వడాన్ని సమర్థించారు. ఇది.. కూడా బెడిసి కొట్టింది. ఇక, ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో తమిళనాడు ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఇక్కడి అధికార డీఎంకే పార్టీ అధినేత, సీఎం స్టాలిన్.. తన పార్టీకి చెందిన వారిలో దాదాపు 90 శాతం మంది సిట్టింగులకు టికెట్లు ఖరారు చేశారు. కేవలం పొత్తులో భాగంగా ఒకటి రెండు సీట్లలో మాత్రమే మార్పులు చేశారు.

**వ్యూహం ఏంటి?**

ఈ విషయంపై స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సిట్టింగు ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వడాన్ని ఆయన సమర్థించుకున్నారు. అంతేకాదు.. వారికి అనుభవం ఉందని.. ఇప్పుడు ఉన్న పోటీనిఎదుర్కొనేందుకు.. తమను తాము నిరూపించుకునేందుకు ఇదే సరైన అవకాశమని వారు భావిస్తున్నారని.. అందుకే సిట్టింగులకు టికెట్లు ఇచ్చేశామన్నారు. అయితే..ఆశావహులకు ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీకి సుమారు 42 కోట్ల రూపాయలు ఇంటర్వ్యూ ఫీజు కింద జమైంది. మరి వారి సంగతి ఏంటంటే.. స్థానికంగా వారికి ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.

**చతుర్ముఖ పోటీ..**

ప్రస్తుతం తమిళనాడులో చతుర్ముఖ పోటీ కనిపిస్తోంది. 1) డీఎంకేంకాంగ్రెస్ కూటమి. 2) బీజేపీంఅన్నాడీఎంకే కూటమి. 3) ఎన్‌పీకేంకమ్యూనిస్టులు. 4) టీవీకే(దళపతి విజయ్ పార్టీ) ఒంటరి పోరు. ఇలా.. మూడు నుంచి నాలుగు పార్టీల మధ్య ఈ సారి తమిళనాడులో భారీ పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో సీనియర్లు.. అనుభవం ఉన్నవారు.. ఆల్రెడీ సిట్టింగులకు టికెట్లు ఇవ్వడం ద్వారా ప్రజల ఆమోదం పొందవచ్చని స్టాలిన్ భావిస్తున్నారు. ఇతర పార్టీలలో కొత్తవారికి అవకాశం ఇస్తున్న నేపథ్యంలో తమిళనాట ప్రజలు అనుభవానికి పెద్దపీట వేస్తారని ఆయన అంచనా వేసుకుంటున్నారు. మరి ఆయన వ్యూహం ఏమేరకు విజయం దక్కించుకుంటుందో చూడాలి.

# జగన్ తో కమలం దోస్తీ నిజమేనా? బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డితో బీజేపీకి మంచి సంబంధాలు ఉన్నాయని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామిగా ఉన్నా, కేంద్ర పెద్దలతో జగన్ సత్సంబంధాలే కొనసాగిస్తున్నారని జరుగుతున్న ప్రచారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ క్లారిటీ ఇచ్చారు. అంతేకాదు మాజీ సీఎం జగన్మోహనరెడ్డి అరెస్టు అయ్యే అవకాశాలపైనా మాధవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ చానల్ నిర్వహించిన డిబేట్ కు ఈ ఆదివారం గెస్ట్ గా వెళ్లిన మాధవ్ అనేక అంశాలపై కుండబద్దలు కొట్టారు. ముఖ్యంగా వైసీపీ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అంశంపై మాధవ్ వ్యాఖ్యలు రాజకీయంగా హీట్ పుట్టిస్తున్నాయి.

ఏపీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కొనసాగాలని మాధవ్ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మరో 30 ఏళ్ల పాటు కూటమి అధికారంలో ఉంటుందని మాధవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఎదురైన ఓ ప్రశ్నకు మాధవ్ బదులిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి భవిష్యత్తు ఎలా ఉండబోతోందనే అంశంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో జరిగిన తప్పులకు జైలుకు వెళ్లాల్సిందేనని మాధవ్ అభిప్రాయపడ్డారు. దీంతో మాజీ సీఎం జగన్ కు బీజేపీ రక్షణగా నిలుస్తుందనే వాదనకు ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారని వ్యాఖ్యానిస్తున్నారు.



ఈ సందర్భంగా జగన్ ను బీజేపీ కాపాడుతుందన్న ప్రచారాన్ని మాధవ్ తోసిపుచ్చారు. ఏపీ లిక్కర్ కేసులో కొందరు ఇప్పటికే దొరికారని, ప్రధాన సూత్రధారిని గుర్తించే పనిలో దర్యాప్తు సంస్థలు ఉన్నాయని మాధవ్ వెల్లడించారు. పక్కా ఆధారాలు లభించినప్పుడు చట్టపరమైన చర్యలు తప్పవని మాధవ్ స్పష్టం చేశారు. అరెస్టు అన్నది కేవలం సమయంతో కూడుకున్నది మాత్రమేనని మాధవ్ వ్యాఖ్యానించారు. ఇక ఈ ఇంటర్వ్యూలో పలు అంశాలపై మాధవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఆదేశాలతో ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా పనిచేస్తున్నామని వెల్లడించారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నామని, స్థానిక ఎన్నికలలో పార్టీ కేడర్ కు విస్తృత అవకాశాలు కల్పిస్తామని మాధవ్ వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డూ విషయంలో మరింత విచారణ జరగాలని మాధవ్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే చాలా విచారణలు జరిగినా స్పష్టత రాకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాగా, డిబేట్ లో మాజీ సీఎం జగన్ పై బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మాధవ్ చేసిన వ్యాఖ్యలే వైరల్ అవుతున్నాయి.

# నాయకులు కావలెను.. ఒక్కసారిగా పెరిగిన డిమాండ్!



**హైదరాబాద్ పెన్ పవర్:** అసెంబ్లీ , పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో రాజకీయ ముఖచిత్రం వేగంగా మారిపోతోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నియోజకవర్గాల పునర్విభజన పుణ్యమాని మునుపెన్నడూ లేని విధంగా నాయకులకు గిరాకీ పెరిగిందని అంటున్నారు. ఏపీలో దాదాపు 88 అసెంబ్లీ, 13 పార్లమెంట్ నియోజకవర్గాలు కొత్తగా అందుబాటులోకి వస్తున్నాయి. అదేవిధంగా తెలంగాణలో సైతం 50 శాతం సీట్లు పెరుగుతున్నాయి. దీంతో ఆయా స్థానాల్లో జెండా ఎగురవేసే సమర్థులైన నేతల కోసం ప్రధాన పార్టీలన్నీ వేట మొదలుపెట్టాయి. కొత్త నియోజకవర్గాలు ఏర్పడటం ఒక ఎత్తైతే, అక్కడ ప్రజలను మెప్పించగల అభ్యర్థులను రంగంలోకి దించడం మరో ఎత్తుగా చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కేవలం ప్రజాబలం ఉంటే సరిపోదని, పార్టీని నడిపించగల సమర్థతతోపాటు కొన్ని కీలక సమీకరణాలను పార్టీలు పరిగణనలోకి తీసుకుంటున్నాయని అంటున్నారు. ప్రజలను తమవైపు తిప్పుకోగల నేర్పు, ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేయగల రాజకీయ చతురత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందంటున్నారు. దీంతో ప్రధాన పార్టీలు తమ ప్రత్యర్థులను సైతం ఆకర్షించేలా ఆపరేషన్ స్టార్ట్ చేస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు.

ఇక ఎన్నికల నిర్వహణ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో, ఆర్థికంగా బలంగా ఉన్నవారిని గేలం వేసేలా పార్టీలు అడుగులు వేస్తున్నాయని చెబుతున్నారు. కొత్త నియోజకవర్గాలకు బాధ్యతలు అప్పగించడానికి సొంతంగా ఖర్చు పెట్టుకోగల నాయకుల కోసం పార్టీలు 'రెడ్ కార్పెట్' పరుస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. అదేసమయంలో కొత్తగా ఏర్పడే నియోజకవర్గాల్లో ఏ సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయి? ఎవరిని నిలబెడితే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయనే లెక్కల్లో పార్టీలు అగ్రనాయకత్వాలు దృష్టి పెడుతున్నాయని చెబుతున్నారు.

**విపక్షాలకు ఊపిరాడని పరిస్థితి**

కాగా, నియోజకవర్గాల పెరుగుదల ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలకు పెద్ద పరీక్షగా మారిందని అంటున్నారు. ఇప్పటికే ఉన్న స్థానాల్లోనే సరైన అభ్యర్థులు

లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో, అదనంగా పెరిగిన స్థానాలను భర్తీ చేయడం విపక్ష పార్టీలను ఉక్కిరిబిక్కిరి చేస్తోందని అంటున్నారు. బలమైన అభ్యర్థులు లేకపోతే అధికార పార్టీ దూకుడును అడ్డుకోవడం అసాధ్యమని విపక్ష నేతలు ఆందోళన చెందుతున్నారు.

**అధికార పార్టీకి 'తయారీ' కష్టాలే!**

ఇక అధికార పార్టీకి వనరులు, ఆశావహులు ఉన్నప్పటికీ, కొత్త నేతలను గ్రౌండ్ లెవల్ నుంచి తయారు చేయడం అంత సులువేమీ కాదని విశ్లేషిస్తున్నారు. పాత నేతల మధ్య సమన్వయం కుదర్చడం, కొత్తవారికి టికెట్లు ఇస్తే వచ్చే అసమ్మతిని తట్టుకోవడం వంటి అంతర్గత సమస్యలు అధికార పార్టీకి సవాల్ విసురుతున్నట్లు చెబుతున్నారు. కేవలం గెలుపు గుర్రాలనే నమ్ముకోవాలా లేక పార్టీ కేడర్ నుంచి నాయకులను ప్రోత్సహించాలా అన్న సందిగ్ధాన్ని అధికార పార్టీ ముఖ్యులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి, పునర్విభజన అనేది రాజకీయ నిరుద్యోగులకు వరంలా మారిందని వ్యాఖ్యానిస్తున్నారు.

# అమరావతిలో పెరిగిన నిఘా.. ఇకపై కొత్త రూల్స్!

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజధాని అమరావతిలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో రాజధానిలో నిఘా పెంచాలని ప్రభుత్వం భావించింది. దీంతో సీఆర్డీఏ వ్యాప్తంగా కొత్తగా చెక్ పోస్టులు ప్రారంభించాలని పోలీసుశాఖ నిర్ణయించింది. అదేవిధంగా డ్రోన్ నిఘా, పోలీస్ పెట్రోలింగ్ పెంచేలా పోలీసు అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 23న రాజధాని పరిధిలోని రాయపూడి గ్రామం వద్ద మేఘా ఇంజనీరింగ్ సంస్థ గిడ్డంగిలో పైపులు దహనమైన విషయం తెలిసిందే. దీంతో రాజధానిలో భద్రతను పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.


రాజధానిలో భద్రతా చర్యల్లో భాగంగా ఇక నుంచి కొత్తగా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. ఇకపై రాజధానిలోకి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతిస్తామని తెలిపారు. సరైన కారణం ఉంటేనే వాహనాలను అమరావతిలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా రాత్రి వేళల్లో డ్రోన్ నిఘా ఉంటుందని, విద్రోహ చర్యలకు ఆస్కారం లేకుండా పోలీసు నిఘా పెంచుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నెల 23న మేఘా ఇంజనీరింగ్ కు చెందిన పైపులను దహనం చేసిన కేసులో నిందితుడు రామును అరెస్టు చేసిన పోలీసులను ఎస్పీ అభినందించారు. ముఖ్యమంత్రి



ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు కేసును స్వల్ప కాలంలోనే ఛేదించారు. దీంతో పోలీసుశాఖ ప్రతిష్ట పెంచారని సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ తుళ్లూరు పోలీసు స్టేషన్ లో వారికి సత్కరించారు. ఈ సందర్భంగా రాజధాని ప్రాంతంలో నిఘా చర్యలు పెంచుతున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు.ఇప్పటివరకు రాజధానిలో చెక్ పోస్టులు లేవు. కేవలం వీఐపీ మూమెంట్ ఉన్న సమయంలోనే తనిఖీలు చేపట్టేవారు. ఇక నుంచి తనిఖీలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం తీసుకుంది. ఈ నెలలో రెండు సార్లు పైపులు తగలపడిపోయాయి. ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన రూ.10 కోట్ల విలువైన పైపులు ఈ నెల 11న కాలిపోగా, 23న మేఘా ఇంజనీరింగ్ సంస్థ పైపులు దహనమయ్యాయి. ఇందులో విద్రోహ చర్య ఉందని ప్రభుత్వం అనుమానించి విచారణకు ఆదేశించింది. ఈ రెండు ఘటనల్లో ఒకదానికి

సెక్యూరిటీ గార్డు రాము కారణమని పోలీసులు తేల్చారు. అతడిని అరెస్టు చేశారు. ఈ పరిణామం నేపథ్యంలో రాజధానిలో నిఘా పెంచాలని ప్రభుత్వం పోలీసు శాఖను ఆదేశించింది.

# రూ.12,000 కోట్ల సామ్రాజ్యం నుంచి అద్దె ఇంటివరకు.. విజయ్‌పత్ సింఘానియా జీవిత గాథ



ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, రేమండ్ గ్రూప్ మాజీ ఛైర్మన్ విజయ్‌పత్ సింఘానియా కన్నుమూత పారిశ్రామిక రంగానికి తీరని లోటు. శూన్యం నుంచి సామ్రాజ్యాలను నిర్మించిన ఒక మేధావి, తన జీవితం చివరి అంకంలో ఎదుర్కొన్న పరిస్థితులు ఇప్పుడు సమాజంలో ఒక లోతైన చర్చకు దారితీశాయి. ఒక వెలుగు వెలిగిన పారిశ్రామికవేత్త ప్రస్థానం ఆయన సాధించిన అసాధారణ విజయాలు.. తండ్రి-కొడుకుల మధ్య తలెత్తిన ఆస్తి వివాదాల నేపథ్యంలో ఆయన మరణ వార్త పెను సంచలనంగా మారింది.

**అసాధారణ ప్రస్థానం: వ్యాపారవేత్తగా, ఏవియేటర్‌గా..**

విజయ్‌పత్ సింఘానియా అంటే కేవలం ఒక వ్యాపారవేత్త మాత్రమే కాదు. ఆయన ఒక సాహసికుడు, రికార్డుల సృష్టికర్త. దాదాపు రెండు దశాబ్దాల పాటు (1980-2000) రేమండ్ గ్రూప్‌ను నడిపించి 'ద కంప్లీట్ మ్యాన్' అనే బ్రాండ్‌ను ప్రతి ఇంటికీ చేర్చిన ఘనత ఆయనది. కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా ఆకాశంలో విహరించడంపై ఆయనకున్న మక్కువ అమోఘం. 5,000 గంటలకు పైగా విమానయాన అనుభవం ఉన్న ఆయన, 2005లో తన 67వ ఏట హాట్ ఎయిర్ బెలూన్ ద్వారా 21,027 మీటర్ల ఎత్తుకు చేరుకుని ప్రపంచ రికార్డు సృష్టించారు. దేశ పారిశ్రామిక రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనను పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది.

**విజయాల వెనుక విషాదం.. ఆస్తి బదిలీ.. అద్దె ఇల్లు**

విజయ్‌పత్ జీవితం అత్యున్నత శిఖరాలను తాకడమే కాదు, కనిష్ఠ లోతులను కూడా చూసింది. సుమారు రూ. 12,000 కోట్ల ఆస్తికి అధిపతిగా ఉన్న ఆయన తన జీవిత చరమాంకంలో ముంబయిలోని ఒక అద్దె ఇంట్లో నివసించాల్సి రావడం అత్యంత విషాదకరం. 2015లో ఆయన తన వద్ద ఉన్న దాదాపు 37 శాతం వాటాను తన కుమారుడు గౌతమ్ సింఘానియాకు బదిలీ చేశారు. ఆ ఒక్క నిర్ణయం ఆయన జీవితాన్ని తలకిందులు చేసింది.కుమారుడికి పూర్తి అధికారాలు అప్పగించిన తర్వాత కుటుంబంలో విభేదాలు భగ్గుమన్నాయి. ముంబయిలోని ప్రతిష్ఠాత్మకమైన 'జేకే హౌస్'లో ఒక ఫ్లాట్ విషయంలో మొదలైన గొడవ తండ్రిని కోర్టు మెట్లు ఎక్కేలా చేసింది. తన సొంత కుమారుడే తనను ఇంటి నుంచి గెంటివేశారని, కనీసం ఉండటానికి నీడ కూడా లేకుండా చేశారని ఆయన అనేక సందర్భాల్లో ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రతిదీ కొడుకుకు ఇచ్చేసి నేను రోడ్డున పడ్డాను" అని ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో దేశవ్యాప్తంగా కలకలం రేపాయి.

**సమాజానికి ఒక గుణపాఠం: "సర్వస్వం ఇచ్చేయకండి"**

విజయ్‌పత్ సింఘానియా తన జీవితం ద్వారా ప్రపంచానికి ఒక చేదు నిజాన్ని బోధించారు. ఎంతటి గొప్ప అనుబంధాలైనా ఆర్థిక ప్రయోజనాల ముందు బలహీనపడతాయని ఆయన హెచ్చరించారు. "తల్లిదండ్రులు తమ జీవితకాలంలో తమ సర్వస్వాన్ని, ఆస్తిపాస్తులను పిల్లల పేరిట రాయకూడదు. కనీసం తమ చివరి రోజుల్లో గౌరవంగా బ్రతకడానికి అవసరమైన వనరులను తమ వద్దే ఉంచుకోవాలి" అని ఆయన పదే పదే చెప్పేవారు. కుటుంబ బంధాల మీద నమ్మకం ఉండాలి కానీ, అది ఆర్థిక భద్రతను పణంగా పెట్టేలా ఉండకూడదనేది ఆయన మిగిల్చిన అతిపెద్ద పాఠం.

**ముగిసిన ఒక శకం**

విజయ్‌పత్ సింఘానియా మృతితో ఒక చారిత్రక అధ్యాయం ముగిసింది. ఆయన కుమారుడు గౌతమ్ సింఘానియా సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ సంతాపం వ్యక్తం చేశారు. ముంబయిలోని చందన్‌వాడి శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు అధికారిక లాంఛనాల మధ్య నిర్వహించనున్నారు. ఆయన జీవితం విజయాలకు నిదర్శనం.. ఆయన పతనం అతి నమ్మకానికి పర్యవసానం. ఒక పారిశ్రామిక యోధుడిగా, ఆకాశాన్ని తాకిన అన్వేషకుడిగా విజయ్‌పత్ సింఘానియా చరిత్రలో నిలిచిపోతారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వ్యాపార ప్రపంచం ప్రార్థిస్తోంది.

# పరిహారం డబ్బులతో హెలీకాప్టర్ కొనాలనుకుంటున్న రైతు.. షాక్ తిన్న గ్రామస్తులు..



ఒకప్పుడు సాగుభూమిని నమ్ముకుని బతికిన రైతన్న.. నేడు కోట్ల రూపాయల భూపరిహారంతో ఏకంగా హెలికాప్టర్ కొనాలనుకోవడం అంటే అది సామాన్యమైన విషయం కాదు. ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆ ప్రాంతపు ముఖచిత్రాన్ని ఏ విధంగా మార్చేసిందో చెప్పడానికి ఈ రైతు ఉదంతమే నిలువుటద్దం. సాధారణంగా ప్రభుత్వ ప్రాజెక్టులంటే తక్కువ పరిహారం వస్తుందని రైతులు ఆందోళన చెందుతారు, కానీ ఇక్కడ పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు వల్ల రాత్రికి రాత్రే రైతులు కోటీశ్వరులుగా మారడం, వారి విలాసవంతమైన ఆలోచనలు చేయడం ఆశ్చర్యానికి గురి చేసింది.

**రైతుల పాలిట 'అక్షయ పాత్ర' జేవార్ ఎయిర్‌పోర్ట్..**

ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశ, ఆ ప్రాంతపు రైతులకు కలలో కూడా ఊహించని సంపదను తెచ్చిపెట్టింది. విమానాశ్రయ నిర్మాణం కోసం సేకరించిన భూములకు ప్రభుత్వం భారీగా పరిహారం చెల్లించింది. ఒక రైతుకు ఏకంగా రూ. 15 కోట్లు అందడం అంటే అది ఆ కుటుంబపు ఆర్థిక స్థితిగతులను మార్చేసే అద్భుతం. ఒకప్పుడు పల్లెటూరి వాతావరణం ఉన్న జేవార్ ప్రాంతం, ఇప్పుడు విమానాశ్రయం రాకతో గ్లోబల్ హబ్‌గా మారుతోంది. ఇది కేవలం భూపరిహారమే కాకుండా, కొత్త ఉపాధి అవకాశాలను కూడా తెచ్చిపెట్టింది.

**హెలికాప్టర్ కొనుగోలు.. విలాసమా? అవసరమా?**

రూ. 15 కోట్ల పరిహారం అందుకున్న సదరు రైతు ఆ మొత్తంతో ఒక హెలికాప్టర్ కొనాలని ప్లాన్ చేయడం ఇప్పుడు జాతీయ మీడియాలో సంచలనంగా మారింది. సాధారణంగా రైతులు పొలం పోతే మరోచోట పొలం కొనడమో లేదా ఇల్లు కట్టుకోవడమో చేస్తారు. కానీ, ఏకంగా హెలికాప్టర్ కొని తన మిత్రులతో కలిసి ఫారిన్ ట్రిప్ వెళ్లాలనుకోవడం అతని మారిన జీవనశైలికి నిదర్శనం. విమానాశ్రయం పక్కనే ఇల్లు ఉండడం, చేతిలో కోట్లాది రూపాయలు ఉండడంతో ఆ రైతు తన స్థాయిని అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించాలనుకుంటున్నారు.

**ఆర్థిక స్థితిగతుల మలుపు**

ఈ ప్రాజెక్టు కేవలం పరిహారానికే పరిమితం కాలేదు, ఆ ప్రాంతంలోని అనేక కుటుంబాల భవిష్యత్తును మార్చేసింది. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం, నిర్వహణ కోసం పెద్ద ఎత్తున శ్రామికశక్తి అవసరం కావడంతో స్థానిక యువతకు ఉపాధి దొరుకుతోంది. భూముల ధరలు ఆకాశాన్ని తాకడంతో, భూమి లేని వారు కూడా అక్కడ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడుతున్నారు.

**నిపుణుల హెచ్చరిక!**

అయితే, ఇంత భారీ మొత్తం చేతికి వచ్చినప్పుడు దానిని ఎలా ఖర్చు చేయాలనే దానిపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూపరిహారం డబ్బులను హెలికాప్టర్లు లేదా విలాసవంతమైన కార్ల కోసం ఖర్చు చేస్తే, కొన్నాళ్ల తర్వాత నిర్వహణ ఖర్చులు భరించలేక ఇబ్బంది పడాల్సి వస్తుంది. పెట్టుబడి మార్గం: ఈ సొమ్మును స్థిరాస్తి లేదా ఇతర లాభదాయకమైన వ్యాపారాల్లో పెట్టుబడిగా పెడితేనే తరతరాలకు ఆ సంపద అందుతుంది. లేదంటే 'రాత్రికి రాత్రే కోటీశ్వరులైన వారు.. మళ్లీ సామాన్యులుగా మారడానికి ఎంతో కాలం పట్టదు' అన్న హెచ్చరికను గమనించాలి.

**రైతు నుండి పారిశ్రామికవేత్తగా!**

ఈ ఉదంతం భారతీయ రైతు ఆకాంక్షలలో వచ్చిన మార్పును సూచిస్తోంది. తాతల నాటి వ్యవసాయం నుంచి నేరుగా హెలికాప్టర్లు, విదేశీ ప్రయాణాల గురించి ఆలోచించే స్థాయికి రైతు ఎదగడం ఒక సామాజిక పరిణామం.

ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చే రైతులకు సముచితమైన గౌరవం, పరిహారం దక్కినప్పుడు ఇలాంటి సానుకూల ఫలితాలు వస్తాయి. జేవార్ రైతు హెలికాప్టర్ కొనాలనుకోవడం వినడానికి ఆనందంగా ఉన్నా, అది కేవలం ఒకనాటి ముచ్చటగా మిగిలిపోకూడదు. వచ్చిన భారీ పరిహారాన్ని తెలివిగా వాడుకుంటేనే ఆ రైతు కుటుంబం శాశ్వతంగా ఆర్థిక స్వేచ్ఛను అనుభవించగలదు. విమానాశ్రయాలు దేశానికి రెక్కలు ఇస్తాయి, కానీ రైతు తన సంపదతో తన భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి.

## ఎంట్రీ లెవెల్ వైట్ కాలర్ ఉద్యోగుల కంటే కార్మికుల జీతాల్లోనే వేగంగా పెరుగుదల 'వర్క్ ఇండియా' నివేదిక!..

మంచిగా చదివితే పెద్ద నౌకరి వస్తుంది.. మంచి జీతం వస్తుంది.. పెళ్లాం, పిల్లలతో దర్జాగా బతకచ్చు అని మన పెద్ద వారు చెప్పేవారు. కానీ ఈ పరిస్థితి మారిందని ఒక నివేదిక స్పష్టం చేసింది. వైట్ కాలర్ ఉద్యోగుల కంటే కార్మికుల వేతనాలే ఎక్కువని ఒక సంస్థ చేసిన సర్వేలో తేలింది. ఒకప్పుడు చదువుకున్న వారికి మాత్రమే మంచి జీతాలు వస్తాయని, శారీరక శ్రమ చేసే కార్మికులకు తక్కువ ఆదాయమే దక్కుతుందని భావించేవాళ్లం. కానీ, మారుతున్న కాలానికి అనుగుణంగా ఇప్పుడు భారతీయ ఉపాధి మార్కెట్‌లో ఒక విప్లవాత్మకమైన మార్పు చోటుచేసుకుంటోంది. తాజాగా 'వర్క్ ఇండియా' విడుదల చేసిన నివేదిక ప్రకారం.. ఆఫీసుల్లో ఏసీల కింద కూర్చుని పనిచేసే ఎంట్రీ లెవెల్ వైట్ కాలర్ ఉద్యోగుల కంటే, ఎండనక, వాననక కష్టపడే బ్లూకాలర్ కార్మికుల జీతాలే వేగంగా పెరుగుతున్నాయి. ఈ పరిణామం అటు పరిశ్రమల్లోనూ, ఇటు నిరుద్యోగుల్లోనూ కొత్త చర్చకు దారితీస్తోంది. బ్లూకాలర్, వైట్ కాలర్ విభాగాల్లో వేతనాల పెరుగుదల తీరుతెన్నులపై 'వర్క్ ఇండియా' నివేదిక వెల్లడించిన ఆసక్తికరమైన అంశాలు చూస్తే షాక్ కావాల్సిందే..

**బ్లూకాలర్ సిబ్బంది వేతనాల్లో భారీ జంప్**

వర్క్ ఇండియా నివేదిక ప్రకారం.., డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, సెక్యూరిటీ గార్డులు, ఇతర క్షేత్రస్థాయి పనులు చేసే బ్లూకాలర్ సిబ్బంది వేతనాలు గతేడాదిలో గణనీయంగా పెరిగాయి.

పెరుగుదల శాతం: 2024లో బ్లూకాలర్ సిబ్బంది సగటు కనీస వేతనం రూ. 14,056 ఉండగా, 2025 నాటికి అది 8.6 శాతం పెరిగి రూ. 15,265కు చేరుకుంది. డిమాండ్, సరఫరా: ముఖ్యంగా ఇ-కామర్స్ రంగం విస్తరించడం, క్విక్ కామర్స్ (10 నిమిషాల డెలివరీ) సేవలు పెరగడం వల్ల డెలివరీ భాగస్వాములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ డిమాండ్ వల్లే కంపెనీలు తమ కార్మికులను నిలుపుకోవడానికి జీతాలను పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. గిగ్ ఎకానమీ (+అస్త్ర జుషిశీఅశీవిఎ) పెరగడం వల్ల బ్లూకాలర్ కార్మికులకు ఇప్పుడు మునుపటి కంటే ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.



**వైట్ కాలర్ ఉద్యోగుల పరిస్థితి**

మరోవైపు, అడ్మినిస్ట్రేషన్, కస్టమర్ సపోర్ట్, డేటా ఎంట్రీ వంటి ఆఫీస్ పనులు చేసే ఎంట్రీ లెవెల్ వైట్ కాలర్ ఉద్యోగుల వేతన వృద్ధి రేటు మాత్రం ఆశించిన స్థాయిలో లేదు.

వేతనాల వివరాలు: 2024లో వీరి సగటు జీతం రూ. 14,760 ఉండగా, 2025లో అది కేవలం 6.75 శాతం మాత్రమే పెరిగి రూ. 15,756గా నమోదైంది.

ఏఐ, ఆటోమేషన్ ప్రభావం: వైట్ కాలర్ ఉద్యోగాల్లో వృద్ధి తగ్గడానికి ప్రధాన కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×). ఆఫీసుల్లో చేసే సాధారణ పనులను ఇప్పుడు ఏఐ సాఫ్ట్‌వేర్లు సులభంగా చేస్తున్నాయి. దీనివల్ల కంపెనీలు కొత్త ఉద్యోగులను తీసుకోవడం తగ్గించడమే కాకుండా.., ఉన్న వారికి కూడా నామమాత్రపు జీతాల పెంపు అందిస్తున్నాయి. బ్లూకాలర్ పనులకు శారీరక ఉనికి అవసరం కాబట్టి అక్కడ ఏఐ ప్రభావం తక్కువగా ఉంది, కానీ వైట్ కాలర్ పనులు డిజిటల్ పరమైనవి కావడంతో అక్కడ పోటీ విపరీతంగా పెరిగింది. వర్క్ ఇండియా నివేదిక వెల్లడించిన ఈ అంశాలు భారతీయ యువతకు ఒక కనువిప్పు లాంటివి. కేవలం ఆఫీసు ఉద్యోగం కోసమే వేచి చూడకుండా, నైపుణ్యం ఉన్న ఏ పని చేసినా గౌరవప్రదమైన జీతం లభిస్తుందని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి. బ్లూకాలర్ సిబ్బంది వేతనాలు 8.6 శాతం పెరగడం అనేది మన ఆర్థిక వ్యవస్థలో క్షేత్రస్థాయిలో కదలిక వస్తోందనడానికి నిదర్శనం. అటు కంపెనీలు కూడా తమ బ్లూకాలర్ వర్క్ ఫోర్స్ పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించడం వల్ల దేశంలో ఉపాధి నాణ్యత పెరుగుతోంది. కష్టపడి పనిచేసే చేతులకు తగిన విలువ దక్కడం అనేది ఆరోగ్యకరమైన సమాజ లక్షణం.

## మ్యూజిక్ తగ్గట్టుగా రంగులు మార్చే స్మార్ట్ లైట్లు: మీ ఇంటిని డ్యాన్స్ ఫ్లోర్‌లా మార్చేయండి!



యూట్యూబ్‌లో పాటలు పెట్టుకుని, టీవీలో మంచి పాటలు వచ్చినప్పుడు పిల్లలు డాన్స్ చేస్తుంటారు. అప్పుడు మంచి లైటింగ్ ఉంటే వాళ్లకు ఇంకాస్త ఎనర్జీ వచ్చినట్టు అనిపిస్తుంది. అలాంటప్పుడు ఈ లైట్లను ఆన్ చేస్తే సరిపోతుంది. వీటిని ఎల్‌మేటెక్ అనే కంపెనీ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. వీటిలో ఇంటెలిజెంట్ సౌండ్ సెన్సర్ ఉంటుంది. అది సౌండ్స్‌ని, మ్యూజిక్‌ని పసిగట్టి అందుకు అనుగుణంగా లైట్? రంగులను మారుస్తుంటుంది. పార్టీలు, డ్యాన్స్ ఫ్లోర్, కారులో పెట్టుకోవడానికి ఇవి చాలా బాగుంటాయి. వీటికి పవర్ కనెక్షన్ అవసరం లేదు. బ్యాటరీ కూడా ఉండదు. యూఎస్‌బీ ఇంటర్‌ఫేస్ ఉండే ప్రతి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌కు కనెక్ట్ చేసుకోవచ్చు. అంతెందుకు ఓటీజీ ఎడాప్టర్ సాయంతో స్మార్ట్‌ఫోన్లకు కూడా కనెక్ట్ చేసుకోవచ్చు. వీటిని డెకరేటివ్ లైట్లలా కూడా వాడుకోవచ్చు.

## వేసవిలో వడదెబ్బకు 'గోండ్ కతిరా'తో చెక్



సమ్మర్ వచ్చేసింది. ఎండలు మండిపోతున్నాయి. చల్లదనం కోసం ఏవేవో పదార్థాలు ట్రై చేసేస్తుంటాం. ప్రతి దానితోనూ ఏదో ఒక ప్రయోజనం ఉంటుంది. అయితే అందరికీ అన్ని పడవు. అందుకే సహజంగా లభించే పదార్థాలకు వాడటానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. చాలామంది సబ్జా గింజలు నానబెట్టి తాగితే మరొకొందరు వేరే వేరే పదార్థాలను వాడటానికి ఆసక్తి చూపిస్తారు. వేసవి కాలంలో ఎండలు మండిపోతున్నాయి. బాహ్య ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందడానికి మనం రకరకాల శీతల పానీయాలను ఆశ్రయిస్తుంటాం. అయితే, కృత్రిమ పానీయాల కంటే సహజ సిద్ధమైన చల్లదనాన్ని ఇచ్చే గోండ్ కతిరా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీనినే 'ట్రాగాకాంత్ గమ్' అని కూడా పిలుస్తారు. మన వంటింటి మసాలా డబ్బాలో ఉండే ఈ చిన్న పదార్థం, పొట్ట ఆరోగ్యానికి ఒక అద్భుత ఔషధంగా పనిచేస్తుంది. ఆరోగ్య సంస్థల నివేదికల ప్రకారం, నేడు 80% మంది ప్రజలు అసిడిటీ లేదా గుండెల్లో మంట వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి ఆస్ట్రాగలస్ అనే మొక్క నుండి వచ్చే గోండ్ కతిరా ఒక వరప్రసాదం.సింథటిక్ కూలింగ్ డ్రింక్స్ తాత్కాలిక చల్లదనాన్ని మాత్రమే ఇస్తాయి. కానీ గోండ్ కతిరా ఒక సహజ 'ప్రీబయోటిక్'. ఇది మన జీర్ణాశయంలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరగడానికి దోహదపడుతుంది. తద్వారా పేగుల ఆరోగ్యం మెరుగుపడి, రోగనిరోధక శక్తి పెరుగుతుంది.ఇందులో ఉండే కరిగే ఫైబర్ మలాన్ని మృదువుగా చేసి, మలబద్ధకం సమస్యను సులభంగా తొలగిస్తుంది.నీటిలో నానబెట్టినప్పుడు ఇది జెల్‌లా మారుతుంది. ఇది జీర్ణాశయ గోడలపై ఒక రక్షణ పొరలా ఏర్పడి, గుండెల్లో మంటను మరియు యాసిడ్ రిఫ్లక్స్‌ను తగ్గిస్తుంది.గోండ్ కతిరాలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల దీనిని తీసుకున్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గి, బరువు అదుపులో ఉంటుంది. అలాగే, ఇది శరీరంలో నీటిని నిల్వ ఉంచే లక్షణాన్ని కలిగి ఉండటం వల్ల డీహైడ్రేషన్, వేసవి అలసటను తగ్గిస్తుంది. నానబెట్టడం: దీనిని ఎప్పుడూ ఎండిన రూపంలో తీసుకోకూడదు. కనీసం 8 గంటలు నీటిలో నానబెట్టి, జెల్‌లా మారిన తర్వాతే పానీయాల్లో కలుపుకోవాలి.నీరు ఎక్కువగా తాగాలి: ఇది శరీరంలోని నీటిని గ్రహిస్తుంది కాబట్టి, దీనిని వాడేవారు రోజుకు 2-3 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి.

## పాక్ దొంగ బుద్ధిని ప్రపంచానికి చెప్పిన యూఎస్ తాజా రిపోర్టు



ప్రపంచ ఉగ్రవాదుల కర్మాగారంగా పాకిస్థాన్ మారిందన్నవిషయాన్ని ఇప్పటికి పలుమార్లు భారతదేశం చెప్పటమే.. దీనికి సంబంధించిన ఆధారాల్ని ప్రపంచం ముందు పెట్టిన సంగతి తెలిసిందే. అయినప్పటికి అగ్రరాజ్యం అమెరికా మొదలు.. ప్రాశ్చాత్య దేశాలు సైతం పెద్దగా స్పందించని దుర్మార్గం కొన్నేళ్లుగా చూస్తున్నదే. అయితే.. కాలం ఎప్పుడూ ఒకటేలా ఉండదన్న విషయం తాజాగా రుజువైంది.

ఎన్నో ఏళ్లుగా..పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాల గురించి.. ఉగ్ర కార్యకలాపాలపై నెత్తి నోరు కొట్టుకున్నా..ఫలితం లేని పరిస్థితి. ఈ క్రమంలో అమెరికా చట్టసభకు సంబంధించి ఒక రీసెర్చ్ రిపోర్టు.. పాక్ ఉగ్ర లింకుల మీద భారతదేశం ఇన్నాళ్లుగా చెప్పిన అంశాల్నే యూఎస్ తాజా రిపోర్టు వెల్లడించింది. ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ ఇంకా ఆశ్రయం కల్పిస్తూనే ఉందని స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన వివరాల్ని అమెరికా కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ తన తాజా రిపోర్టులో వెల్లడించింది.ఇందులో పేర్కొన్న అంశాల్నిచూస్తే..

**భారత్ ను లక్ష్యంగా చేసుకొని కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.**

**ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ ఇప్పటికి ఆశ్రయంకల్పిస్తూనే ఉంది.**

లష్కరేతోయిబా.. జైషేమహ్మద్ లాంటి ఉగ్ర సంస్థలు పాక్ కేంద్రంగా పని చేస్తున్నాయి.

తీవ్రవాదంతో ఆ దేశం ప్రభావితమైంది

2021లో అఫ్గాన్ లో తాలిబన్లు అధికారాన్ని సొంతం చేసుకున్న తర్వాత ఆ ఉగ్ర సంస్థలు మరింత బలపడ్డాయి.

ఉగ్రదాడులు మరింతగా పెరిగాయి.

తాజా రిపోర్టులో పేర్కొన్న అంశాలకు సంబంధించి వివిధ వర్గాలుగా పేర్కొన్నారు.

వీటిల్లో ముఖ్యమైంది దేశీయంగా.. అంతర్జాతీయంగా..మరికొన్ని అఫ్గాన్ కు సంబంధించినవిగా పేర్కొన్నారు

భారత్ లోని కశ్మీర్ ను లక్ష్యంగా చేసుకొని ఉగ్రసంస్థలు పని చేస్తున్నారు.

అల్ ఖైదా తీవ్రంగా బలహీనపడింది

తాను బలంగా లేనప్పటికి లష్కరే తోయిబాతో కలిసి పని చేస్తోంది.

తెహ్రీక్ -ఇ- తాలిబన్ పాకిస్థాన్ లోనే అత్యంత ప్రాణాంతక ఉగ్ర సంస్థగా పేరును సొంతం చేసుకుంది.

# ఆకు కూరలు ఇలా శుభ్రం చేసే అలవాటు ఉందా?



ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ వాటిని వండే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చాలా మంది మార్కెట్ నుంచి తెచ్చిన ఆకుకూరలను నేరుగా కోసి వండుతుంటారు. కానీ ఇలా చేయడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే కొన్ని ఆకుకూరలు మట్టితో పేరుకుపోతాయి..ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ వాటిని వండే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చాలా మంది మార్కెట్ నుంచి తెచ్చిన ఆకుకూరలను నేరుగా కోసి వండుతుంటారు. కానీ ఇలా చేయడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే కొన్ని ఆకుకూరలు మట్టితో పేరుకుపోతాయి. అందువల్ల మట్టి వాటికి అంటుకుంటుంది. వాటిని సరిగ్గా కడగకుండా వండటం వల్ల, వాటిలోని మట్టి, మలినాలు మన శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి కారణం కావచ్చు. ఇది మన ఆరోగ్యానికి హానికరం. వాటిని కోసి వండే ముందు ఒకటి లేదా రెండుసార్లు కడగడం ఉత్తమం. ఆకుకూరలను శుభ్రం చేస్తుంటే ముందుగా వాటిని దులిపి శుభ్రం చేయాలి. దీనివల్ల వాటిపై ఉన్న పురుగులు రాలిపోతాయి. అనంతరం ఒక పెద్ద గిన్నెలో నీళ్లు నింపి, ఆకుకూరలను చిన్న ముక్కలుగా చేసి అందులో వేసి కడగాలి. ముందుగా సగం ఆకుకూరలను నీటిలో 3-4 సార్లు కడగాలి. దీనివల్ల వాటిపై ఉన్న మురికి పూర్తిగా తొలగిపోతాయి.ఆకు కూరలకు అంటుకున్న పురుగులను తొలగించాలనుకుంటే ఒక టీస్పూన్ బేకింగ్ సోడాను నీటిలో కలపండి. ఇప్పుడు ఆకుకూరను అందులో వేసి 15 నిమిషాల పాటు వదిలేయాలి. ఆ తర్వాత వాటిని శుభ్రమైన నీటితో రెండు మూడు సార్లు కడగాలి. పురుగులు సులభంగా ఊడిపోతాయి. మీరు కావాలనుకుంటే కూరగాయలను వెనిగర్ నీటిలో కూడా నానబెట్టవచ్చు. ఆకుకూరలను సులభంగా శుభ్రం చేయాలనుకుంటే మెష్ బ్యాగ్‌ను ఉపయోగించండి. ఆకుకూరలను తరిగి బ్యాగ్‌లో పెట్టండి. ఒక పెద్ద బకెట్‌లో నీళ్లు నింపి ఆ మెష్ బ్యాగ్‌ను అందులో ముంచండి. ఇలా చేయడం వల్ల ఆకుకూరల నుంచి దుమ్ము, ధూళి, కీటకాలు అన్నీ తొలగిపోతాయి. అలాగే ఆకుకూరలను కోసి ఉప్పు నీటిలోవేసి అందులో అకుకూరను ఒకేసారి వేసి కడగకుండా, వాటిని 3 భాగాలుగా విభజించి నీటితో 2-3 సార్లు కడగొచ్చు. ఇలా ఆకు కూరలను శుభ్రం చేయడం వల్ల పోషకాలను పొందడమే కాకుండా ఆరోగ్యంగా కూడా ఉంటారు.

# ఈ రహస్యాలు పాటిస్తే ఇంట్లో లక్ష్మీదేవి తాండవమే..



ఇల్లు ఎంత అందంగా కట్టుకున్నా, వాస్తు సరిగ్గా లేకపోతే కష్టాలు తప్పవు. ముఖ్యంగా మనం పెద్దగా పట్టించుకోని టాయిలెట్ విషయంలో చేసే చిన్న తప్పులు మీ ఆర్థిక పరిస్థితిని తలకిందులు చేస్తాయని మీకు తెలుసా..? ఈశాన్య మూలలో మరుగుదొడ్డి ఉంటే కలిగే అనర్థాలేంటి? ఇల్లు కట్టుకునేటప్పుడు హాలు, బెడ్‌రూమ్ ఇచ్చే ప్రాధాన్యత మరుగుదొడ్డికి ఇవ్వడం చాలా తక్కువ. కానీ వాస్తు శాస్త్రం ప్రకారం.. ఇంటి పురోగతికి మరుగుదొడ్డి నిర్మాణం, దాని దిశ అత్యంత కీలకం. తప్పుడు దిశలో మరుగుదొడ్డి ఉండటం వల్ల ఇంట్లో ప్రతికూల శక్తి పెరిగి, లక్ష్మీదేవి అనుగ్రహం తగ్గుతుందని పండితులు చెబుతున్నారు. వాస్తు ప్రకారం.. ఈశాన్య మూల దేవతల నివాసంగా, పరమ పవిత్రమైనదిగా చెబుతారు. ఈ దిశలో మరుగుదొడ్డి లేదా స్నానాల గదిని నిర్మించడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయి. కుటుంబ సభ్యులు తరచూ అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వాస్తు శాస్త్రం చెబుతోంది. చాలామంది బాత్రూమ్ తలుపుల ముందు అద్దాలను ఏర్పాటు చేసుకుంటారు. కానీ ఇది వాస్తు విరుద్ధం. మరుగుదొడ్డి తలుపు ముందు అద్దం పెట్టడం వల్ల దానిలోని ప్రతికూల శక్తి రెట్టింపు అయి ఇంటి నిండా వ్యాపిస్తుంది. మరుగుదొడ్డి తలుపులను ఎప్పుడూ మూసి ఉంచడం శ్రేయస్కరం. తలుపులు తెరిచి ఉంచడం వల్ల అక్కడ ఉండే నెగటివ్ ఎనర్జీ ఇంట్లోని ఇతర భాగాలకు సోకుతుంది. ప్రస్తుతం అటాచ్డ్ బాత్‌రూమ్‌ల ట్రెండ్ నడుస్తోంది. అయితే వీటిలో గాలి బయటకు పోవడానికి ఖచ్చితంగా కిటికీ ఉండాలి. వాస్తు ప్రకారం బాత్రూమ్ కిటికీలు ఉత్తరం, తూర్పు లేదా పడమర వైపు ఉండటం శుభప్రదం. ఇది ప్రతికూల శక్తిని బయటకు పంపి, సానుకూలతను పెంచుతుంది. మరుగుదొడ్డిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటే ఇంట్లో అంత ప్రశాంతత ఉంటుంది. వాస్తు ప్రకారం స్నానాల గదిలో నీలం రంగు వాడటం చాలా శుభప్రదంగా భావిస్తారు. ఇది ప్రశాంతతను ఇచ్చి శ్రేయస్సుకు దోహదపడుతుంది. వారానికి ఒకసారి ఉప్పుతో బాత్రూమ్‌ను శుభ్రం చేయడం వల్ల నెగటివ్ ఎనర్జీ తొలగిపోతుందని పెద్దలు చెబుతుంటారు. మరుగుదొడ్డి కేవలం ఒక అవసరమే కాదు, అది ఇంటి శక్తి కేంద్రాలలో ఒకటి. ఈ మార్పులు చేసుకోవడం ద్వారా ఆర్థిక వృద్ధిని, కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## టైప్-2 మధుమేహానికి ఫాస్ట్ ఫుడ్ కారణమా?

తెలంగాణ పట్టణాల్లో జీవనశైలి వేగంగా మారుతోంది. పని ఒత్తిళ్లు, సమయాభావం, సౌకర్యాల పెరుగుదలతో సంప్రదాయ ఆహారపు అలవాట్లు తగ్గిపోతూ.. ఫాస్ట్ ఫుడ్ వినియోగం పెరుగుతోంది. ఈ మార్పు ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. ఒక కొత్త డేటా ప్రకారం.. తెలంగాణ పట్టణ ప్రాంతాల ప్రజలు తమ నెలవారీ ఆహార వ్యయంలో 28 నుంచి 34 శాతం వరకు ఫాస్ట్ ఫుడ్‌పైనే ఖర్చు చేస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా ఫాస్ట్ ఫుడ్‌పై ఖర్చు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. ఈ ధోరణి వల్ల టైప్-2 మధుమేహం ప్రమాదం బాగా పెరుగుతోందని అధ్యయనం స్పష్టం చేసింది. "ఫాస్ట్ ఫుడ్ అట్రిబ్యూటెడ్ డయాబెటిస్ ఇండెక్స్ స్టడీ" పేరుతో జరిగిన ఈ పరిశోధనలో ఆందోళనకర విషయాలు వెలుగుచూశాయి. భారత వైద్య పరిశోధన మండలి ఆధ్వర్యంలో, అంతర్జాతీయ సంస్థల సహకారంతో ఈ అధ్యయనం జరిగింది. దక్షిణ రాష్ట్రాల్లో తెలంగాణే ముందంజలో ఉందని నివేదిక వెల్లడించింది. సంప్రదాయ ఆహారాల నుంచి ప్రజలు దూరమవుతూ.. అధిక కేలరీలు, కొవ్వులు, చక్కెరలతో నిండిన పారిశ్రామికంగా తయారైన ఆహారాలవైపు మళ్లుతున్నారని అధ్యయనం చెబుతోంది. ఈ మార్పు కారణంగా పట్టణాల్లో టైప్-2 మధుమేహం కేసులు క్రమంగా పెరుగుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా మహిళల్లో ప్రమాదం ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతం పట్టణ పురుషుల్లో సుమారు 3.8 శాతం మంది మధుమేహంతో బాధపడుతుండగా.. మహిళల్లో ఊబకాయం శాతం మరింత ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది. ఇది భవిష్యత్తులో మరిన్ని మధుమేహ కేసులకు దారితీయవచ్చని హెచ్చరికగా భావిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. అక్కడ ఫాస్ట్ ఫుడ్ వినియోగం తక్కువగా ఉండటంతో మధుమేహం ప్రమాదం కూడా గణనీయంగా తక్కువగా ఉందని అధ్యయనం తెలిపింది. జీవనశైలి, ఆహార అలవాట్లలో ఉన్న తేడాలే దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ఆరోగ్య నిపుణుల సూచన ఏమిటంటే.. ఫాస్ట్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించి, సంప్రదాయ ఆహారాలను తిరిగి అలవాటు చేసుకోవాలి. లేకపోతే? సౌకర్యాల కోసం తీసుకుంటున్న చిన్న నిర్ణయాలు భవిష్యత్తులో పెద్ద ఆరోగ్య సమస్యలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# నిద్రపోయే ముందు పసుపు పాలు తాగితే బాడీలో ఏం జరుగుతుందో తెలుసా?

పసుపు పాలు.. మన ఇంట్లో ఉండే అద్భుతమైన ఔషధం. రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి మనం వెంటనే చేసే పని ఇదే. కానీ, ఆరోగ్యకరమైన ఈ పానీయాన్ని మీరు తాగే సమయం లేదా పద్ధతి తప్పైతే.. అది మీ శరీరానికి మేలు చేయడం పక్కన పెడితే, కీడు చేసే అవకాశం ఉంది. శతాబ్దాలుగా భారతీయ ఇళ్లలో పసుపు పాలు ఒక సంప్రదాయ ఔషధంగా కొనసాగుతున్నాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో, గాయాలను మాన్పడంలో, రాత్రిపూట మంచి నిద్రను అందించడంలో దీనికి మించిన చిట్కా లేదని నమ్ముతారు. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థంలోని యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఆరోగ్యకరమైన ఈ పానీయాన్ని తప్పుడు పద్ధతిలో లేదా తప్పుడు సమయంలో తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.చాలా మందికి పసుపు పాలు తాగిన వెంటనే పడుకునే అలవాటు ఉంటుంది. కానీ పాలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. పాలు తాగిన వెంటనే నిద్రపోతే జీర్ణక్రియ మందగించి ఎసిడిటీ, కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. పడుకోవడానికి

కనీసం 1-2 గంటల ముందే పాలు తాగడం ఉత్తమం. ఎక్కువ పసుపు వాడితే ఎక్కువ ఆరోగ్యం అనుకోవడం పొరపాటు. పసుపును అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో అసౌకర్యం, గ్యాస్, కడుపు నొప్పి, కొన్ని సందర్భాల్లో విరేచనాలు కూడా సంభవించవచ్చు. రోజుకు

చిటికెడు లేదా అర స్పూన్ కంటే ఎక్కువ పసుపు వాడకూడదు. కొంతమంది ఖాళీ కడుపుతో పసుపు పాలు తాగుతుంటారు. సున్నితమైన కడుపు ఉన్నవారికి ఇది సరిపడదు. దీనివల్ల కడుపులో చికాకు, ఎసిడిటీ లేదా అసౌకర్యం కలగవచ్చు. పసుపు పాలలోని పూర్తి ప్రయోజనాలు శరీరానికి అందాలంటే ఒక చిన్న చిట్కా పాటించాలి. పసుపు పాలు తయారు చేసేటప్పుడు అందులో కొద్దిగా నల్ల మిరియాల పొడి కలపండి. మిరియాలు కలపడం వల్ల పసుపులోని కర్కుమిన్‌ను శరీరం త్వరగా గ్రహిస్తుంది.



# మోకాళ్ల నొప్పులకు చెక్ పెట్టాలా?

వెనక్కి నడవడం అనేది వినడానికి వింతగా అనిపించినా, ఇది శరీరానికి, మెదడుకి ఒక సరికొత్త సవాలును విసురుతుంది. మనం రోజూ చేసే పనుల కంటే భిన్నంగా చేయడం లేదా కనీసం ప్రయత్నించడం వల్ల మెదడు మరియు నాడీ వ్యవస్థ వేగంగా స్పందిస్తాయి. ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మనం చేసే పనులు మన రోజంతా ఎలా గడవబోతుందో నిర్ణయిస్తాయి. సాధారణంగా అందరూ ముందుకు నడవడానికి అలవాటు పడతారు. కానీ, కేవలం 30 సెకన్ల పాటు వెనక్కి నడిస్తే మీ మెదడు, శరీరంపై అద్భుతమైన సానుకూల ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనిని 'రెట్రో వాకింగ్' అని కూడా పిలుస్తారు. బ్యాలెన్స్, స్టెబిలిటీ : వెనక్కి నడవడానికి ఎక్కువ ఏకాగ్రత, నియంత్రణ అవసరం. ఇది శరీరాన్ని సమతుల్యం చేసే సామర్థ్యాన్ని పెంచుతుంది. ముఖ్యంగా వృద్ధులలో పడిపోయే ప్రమాదాలను తగ్గిస్తుంది. కొత్త కండరాల ఉత్తేజం : ముందుకు నడిచేటప్పుడు పెద్దగా పని చేయని కండరాలు వెనక్కి నడిచేటప్పుడు యాక్టివ్ అవుతాయి. దీనివల్ల లోయర్ బాడీ స్ట్రెంగ్త్ పెరుగుతుంది. మోకాళ్ల నొప్పుల నివారణ : ఫిజియోథెరపీలో దీనిని ఒక చికిత్సగా వాడతారు. ఇది మోకాళ్లపై ఒత్తిడిని తగ్గించి, కీళ్ల కదలికను మెరుగుపరుస్తుంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. మానసిక శక్తి.. వెనక్కి నడవడం అనేది ఒక రొటీన్ ప్రక్రియ కాదు. కాబట్టి మెదడు ఈ కొత్త కదలికలను అర్థం చేసుకోవడానికి ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది. ఇది మెదడుకు ఒక చిన్న వర్కవుట్ లాంటిది. దీనివల్ల జ్ఞాపకశక్తి



పెరుగుతుంది, ఫోకస్ మెరుగవుతుంది, ఏదైనా విషయాన్ని వేగంగా గ్రహించే శక్తి పెరుగుతుంది. వెనక్కి నడవడం అనేది ముందుకు నడవడం కంటే కొంచెం కష్టమైన పని. కాబట్టి తక్కువ సమయంలోనే ఎక్కువ క్యాలరీలు బర్న్ అవుతాయి. ఇది హృదయ స్పందన రేటును పెంచి, బరువు తగ్గాలనుకునే వారికి సహాయపడుతుంది. అలాగే, రోజంతా వంగి కూర్చునే వారికి, ఈ నడక వల్ల శరీరం నిటారుగా మారి సరైన 'పోశ్చర్' వస్తుంది.

# జలుబు ఉన్నప్పుడు మజ్జిగ తాగితే..



సాధారణంగా ఇంట్లో ఎవరికైనా జలుబు లేదా దగ్గు వచ్చిందంటే, వెంటనే డైనింగ్ టేబుల్ నుండి పెరుగు, మజ్జిగ మాయమైపోతాయి. ఇవి తీసుకుంటే జలుబు ఇంకా ఎక్కువవుతుందని చాలా మంది నమ్ముతుంటారు. అయితే ఇందులో ఎంతవరకు నిజం ఉందో శాస్త్రీయ కోణంలో విశ్లేషిస్తే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. మజ్జిగలోని వే ప్రోటీన్ శరీరానికి అవసరమైన పోషణను అందిస్తుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. పులియబెట్టిన పాల ఉత్పత్తులు శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. వైద్యపరంగా చూస్తే.. జలుబు, దగ్గులు ప్రధానంగా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వస్తాయి. ఆహారం నేరుగా ఈ వ్యాధులను తీవ్రతరం చేస్తుందనడానికి ఎటువంటి బలమైన శాస్త్రీయ ఆధారాలు లేవు. ప్రముఖ వైద్యులు డాక్టర్ పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి వివరణ ప్రకారం.. మజ్జిగను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు, పైగా అది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మజ్జిగ తాగాలనుకునే వారు కొన్ని జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. నేరుగా ఫ్రిజ్ నుండి తీసిన చల్లని మజ్జిగ తాగడం వల్ల గొంతు చికాకుకు గురై దగ్గు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మజ్జిగనే వాడాలి. మజ్జిగలో అల్లం, మిరియాలు, జీలకర్ర వంటివి కలపడం వల్ల అది జీర్ణక్రియకు తోడ్పడటమే కాకుండా, శరీరానికి హాయినిస్తుంది. అయితే రాత్రి సమయాల్లో కంటే, మధ్యాహ్న భోజన సమయంలో మజ్జిగ తీసుకోవడం ఉత్తమం. అయితే అందరి శరీర తత్వాలు ఒకేలా ఉండవు. మీకు తీవ్రమైన గొంతు నొప్పి, టాన్సిల్స్ వాపు లేదా జలుబు తీవ్రంగా ఉన్నప్పుడు కొన్ని రోజుల పాటు మజ్జిగకు దూరంగా ఉండటమే మంచిది. అలాగే, మజ్జిగ తాగిన వెంటనే లక్షణాలు పెరుగుతున్నట్లు అనిపిస్తే మీ వ్యక్తిగత సున్నితత్వాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలి. జలుబు లేదా దగ్గు ఎక్కువ కాలం తగ్గకుండా వేధిస్తుంటే, అది ఇతర ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. అటువంటప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం అవసరం.

# అజీర్తికి చెక్ పెట్టే అద్భుతమైన ఆకులు!

మన చుట్టూ ప్రకృతి ప్రసాదించిన అనేక మొక్కలు ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. ముఖ్యంగా మనకు ఈజీగా లభించే కొన్ని రకాల ఆకులు చర్మ సమస్యలకు, జీర్ణక్రియకు అద్భుతమైన పరిష్కారంగా పనిచేస్తాయి. రసాయనాలతో కూడిన ఉత్పత్తుల కంటే, ఇంట్లోనే లభించే ఈ సహజసిద్ధమైన ఆకులను ఉపయోగించడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఆరోగ్యాన్ని, అందాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ప్రస్తుత కాలంలో కాలుష్యం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల చర్మ సమస్యలు, జీర్ణ సంబంధిత ఇబ్బందులు సర్వసాధారణం అయ్యాయి. వీటికి ఖరీదైన మందులు వాడటమే కాకుండా, మన వంటింట్లో లేదా పెరట్లో దొరికే కొన్ని పచ్చని ఆకులతో శాశ్వత పరిష్కారం పొందవచ్చు. వేపను 'సర్వరోగ నివారిణి' అని పిలుస్తారు. ఇందులో యాంటీ-ఫంగల్, యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. వేప ఆకులను పేస్ట్‌లా చేసి మొటిమలపై రాస్తే అవి త్వరగా తగ్గిపోతాయి. చర్మంపై వచ్చే వేడి గడ్డలు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. తులసి కేవలం పవిత్రమైన మొక్క మాత్రమే కాదు, గొప్ప ఔషధం కూడా. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. తులసి రసాన్ని ముఖానికి రాయడం వల్ల చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. మొటిమల మచ్చలు కూడా తగ్గుతాయి. పుదీనా చర్మానికి చల్లదనాన్ని ఇస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. భోజనం తర్వాత పుదీనా ఆకులను నమలడం లేదా పుదీనా టీ తాగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. ఇది చర్మంలోని అదనపు నూనెను తొలగించి మొటిమలు రాకుండా చూస్తుంది. కరివేపాకును కేవలం పోపు కోసమే కాకుండా ఆరోగ్య కోసమూ వాడాలి. ఉదయాన్నే పరగడుపున కరివేపాకులను నమలడం వల్ల జీర్ణక్రియ వేగవంతమై బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. ఇందులో ఉండే యాంటీ

ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షిస్తాయి. కొత్తిమీరలో విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా రక్తం శుద్ధి జరిగి చర్మం కాంతివంతంగా మారుతుంది. ఈ ఆకులను రెగ్యులర్‌గా ఆహారంలో భాగం చేసుకోవడం లేదా ప్యాక్స్‌గా వాడటం ద్వారా మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. అయితే, ఏదైనా కొత్త చిట్కా పాటించే ముందు చర్మంపై ప్యాచ్ టెస్ట్ చేయడం లేదా నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

## ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ సూపర్ రికార్డ్..

# ఎవరికి అందనంత ఎత్తులో..







**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అనేక రికార్డులు సృష్టించిన ఫ్రాంచైజీలలో ముంబై ఇండియన్స్ జట్టు మరో అరుదైన ఘనతని సాధించే దిశగా దూసుకుపోతోంది. గత 18 సీజన్లలో ఇప్పటి వరకు ముంబై టీమ్ మొత్తం 299 టీ20 మ్యాచ్‌లు ఆడుతూ, ఈ జాబితాలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుంది. ప్రస్తుతం జరుగుతున్న సీజన్‌లోనే 300 మ్యాచ్‌ల మైలురాయిని చేరే తొలి జట్టుగా హార్థిక్ పాండ్యా సేన నిలవడం ఖాయంగా కనిపిస్తుంది. కాగా ఐపీఎల్ లో అత్యధిక మ్యాచులు ఆడిన ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ తర్వాత మరిన్నీ జట్లు కూడా ఉన్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్స్ సైతం అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఫ్రాంచైజీల జాబితాలో కొనసాగుతున్నాయి.

**అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన జట్లు:**

ముంబై ఇండియన్స్ - 299
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - 287
కోల్‌కతా నైట్ రైడర్స్ - 281
చెన్నై సూపర్ కింగ్స్ - 277
ఢిల్లీ క్యాపిటల్స్ - 274

**విజయాల శాతంలో ముంబై దూకుడు:**

300 టీ20 మ్యాచ్‌లు ఆడిన మొట్ట మొదటి ఫ్రాంచైజీ జట్టుగా నిలవనుండటంతో పాటు ఐపీఎల్ జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ 56.67 విజయాల శాతం తర్వాత ముంబై 54.18 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం, ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ రెండూ చెరో ఐదు ఐపీఎల్ ట్రోఫీలతో పాటు రెండు సీఎల్‌టీ20 ట్రోఫీలతో గెలుచుకుని సమంగా ఉన్నాయి. 2020లో చివరిసారిగా ట్రోఫీని గెలుచుకున్న ఈ టీమ్స్, 19 ఎడిషన్ లో 6వ ఐపీఎల్ ట్రోఫీపై కన్నేశాయి.

# రోహిత్, రికెల్టన్ ఫైర్... భారీ స్కోర్ల మ్యాచ్ లో ముంబై విన్నర్




ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగులు వెల్లువెత్తిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ అద్భుత విజయాన్ని అందుకుంది. వాంఖడే స్టేడియం వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో, ముంబై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత కేకేఆర్ నిర్దేశించిన 221 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబై బ్యాటర్లు మరో 5 బంతులు మిగిలి ఉండగానే, కేవలం 4 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో ఛేదించారు. ఓపెనర్లు రోహిత్ శర్మ (78), ర్యాన్ రికెల్టన్ (81) సృష్టించిన విధ్వంసం ముందు కేకేఆర్ బౌలర్లు తేలిపోయారు. 221 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. వీరిద్దరూ పోటీపడి బౌండరీలు, సిక్సర్లు బాదడంతో పవర్ ప్లే ముగిసేసరికి ముంబై వికెట్ నష్టపోకుండా 80 పరుగులు చేసింది. ఈ జోడీ కేవలం 11.5 ఓవర్లలోనే మొదటి వికెట్‌కు 148 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను పూర్తిగా ముంబై వైపు తిప్పేసింది. రోహిత్ 38 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 78 పరుగులు చేయగా, రికెల్టన్ 43 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సర్లతో 81 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. వీరిద్దరూ అవుటైన తర్వాత సూర్యకుమార్ యాదవ్ (16), తిలక్ వర్మ (20) కూడా వేగంగా ఆడారు. చివర్లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా (18 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశాడు.అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా అద్భుతంగా రాణించింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ ఫిన్ అలెన్ (17 బంతుల్లో 37) మెరుపు ఆరంభాన్ని ఇవ్వగా, కెప్టెన్ అజింక్య రహానే (40 బంతుల్లో 67) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. యువ ఆటగాడు అంగక్రిష్ రఘువంశీ (29 బంతుల్లో 51) కూడా అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో రింకూ సింగ్ (21 బంతుల్లో 33 నాటౌట్) వేగంగా పరుగులు చేయడంతో కేకేఆర్ భారీ స్కోరును నమోదు చేసింది. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 3 వికెట్లతో రాణించాడు. అయితే, బ్యాటర్ల హవా నడిచిన ఈ మ్యాచ్‌లో ముంబై ఓపెనర్ల భాగస్వామ్యమే ఫలితాన్ని నిర్దేశించింది.


## ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఫాలోవర్స్ తగ్గిపోతారు..

# సెహ్వాగ్, అశ్విన్ మధ్య ఇంట్రెస్టింగ్ డిస్కషన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(RCB) వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్(SRH) మధ్య జరిగిన తొలి మ్యాచ్ సందర్భంగా భారత మాజీ క్రికెటర్లు డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మధ్య సరదా సంభాషణ జరిగింది. ఈ మ్యాచ్‌తో హిందీ కామెంటేటర్‌గా అశ్విన్ ఎంట్రీ ఇచ్చాడు. కొత్తగా హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో చేరిన అశ్విన్‌కు సీనియర్‌గా సెహ్వాగ్ కొన్ని కీలకమైన సూచనలు జారీ చేశాడు. ఈ రోజు మనం లాజిక్, ఆలోచనతో కాకుండా మనసుతో మాట్లాడుదాం అంటూ వీరేంద్ర సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. వెంటనే అశ్విన్ మాట్లాడుతూ.. 'మా అమ్మానాన్నలు ఏదైనా మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని, ఆలోచించకుండా ఏదీ అనొద్దని నేర్పించారు.. మీరు మాత్రం దానికి విరుద్ధంగా చెబుతున్నారని తెలిపారు. దానికి సెహ్వాగ్ తనదైన శైలిలో రిప్లై ఇచ్చి నవ్వులు పూయించాడు. అయితే అశ్విన్‌కు యూట్యూబ్ ఛానెల్ ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. అదిరిపోయే ఆన్సర్ ఇచ్చాడు. కొందరు వ్యక్తులు కావాలనే ఆలోచించి మాట్లాడుతారు.. వారు ఏమనుకుంటారంటే.. 'ఈ ఆటగాడికి ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు.. నేను గనుక అతని గురించి నెగటివ్‌గా మాట్లాడితే.. నా ఫాలోవర్లు తగ్గిపోతారు.. అదే పాజిటివ్‌గా మాట్లాడితే.. నా ఫాలోవర్లు మరింత పెరుగుతారని అనుకుంటారని వీరేంద్రుడు చెప్పాడు. దీంతో అక్కడ నవ్వులు చిందించారు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ సమష్టి ప్రదర్శనతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 201 రన్స్ చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్(80) హాఫ్ సెంచరీతో రాణించగా, అనికేత్ వర్మ, క్లాసెన్ మెరుపులతో ఎస్‌ఆర్ హెచ్ భారీ స్కోర్ చేసింది. అనంతరం టార్గెట్ ఛేదించేందుకు దిగిన ఆర్‌సీబీ కేవలం 15.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసి ఈజీగా విజయం సాధించింది. దేవదత్ పడిక్కల్(61), విరాట్ కోహ్లీ(69లి) హాఫ్ సెంచరీలతో ఈ గెలుపులో కీలక పాత్ర పోషించారు.

# 'సర్దార్ 2' తెలివైన పని..అంచనాలు పీక్స్ లో!







ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో స్పై థ్రిల్లర్ సినిమాల హవా నడుస్తోంది. -ధురంధర్- రిలీజ్ అయిన దగ్గర నుంచి -ధురంధర్ 2- రిలీజ్ పై ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసారు. ఈ మధ్య కాలంలో ఏ సినిమా రిలీజ్ కోసం ప్రేక్షకులు అంతగా ఎదురు చూసింది లేదు. -ధురంధర్- రిలీజ్ పైనే సర్వత్రా చర్చ జరిగింది. ఆ రకంగా ధురంధర్ అనే స్పై సినిమా ప్రేక్షకుల్లో ఎంత బలమైన ప్రభావాన్ని చూపించిదన్నది అంచనా వేయొచ్చు. ఇటీవలే రిలీజ్అయిన -ధురంధర్ ది రివేజ్- ఎంత పెద్ద విజయాన్ని నమోదు చేసిందో తెలిసిందే. దీంతో స్పై సినిమాల గ్రాఫ్ అంతకంతకు మార్కెట్ లో పెరిగింది.

ఒకప్పుడు స్పై సినిమాలంటే కేవలం బాలీవుడ్ మార్కెట్ కే పరిమితమయ్యేవి. కానీ నేడు సీన్ మారింది. పాన్ ఇండియాలో స్పై కథకు ప్రేక్షకులకు అంతే కనెక్ట్ అవుతున్నారు. -ధురంధర్ 2- 1000 కోట్ల క్లబ్ లో వారం వ్యవధిలో చేరడమే అందుకు ఉదాహరణ. గూఢచారి వ్యవస్థ, దేశభక్తి ,హై-వోల్టేజ్ యాక్షన్ అంశాలకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సానుకూల వాతావరణం ఇప్పుడు కోలీవుడ్ స్టార్ కార్తీ నటిస్తోన్న -సర్దార్ 2- చిత్రానికి కొండంత అండగా నిలవబోతోంది. ఇది నిజంగా చిత్ర యూనిట్ తీసుకున్న అత్యంత తెలివైన నిర్ణయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో -సర్దార్- మొదటి భాగం విడుదలైనప్పుడు తమిళంలో మంచి విజయం సాధించినప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అప్పట్లో స్పై సినిమాలపై ప్రేక్షకులకు ఉన్న అవగాహన , ఆసక్తి పరిమితంగా ఉండటమే అందుకు కారణం. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. -ధురందర్- సిరీస్ తర్వాత స్పై స్టోరీలలోని లోతును, ఆ ఉత్కంఠను తెలుగు జనాలు బాగా ఓన్ చేసుకుంటున్నారు. ఈ క్రేజ్ -సర్దార్ 2- అంచనాలను అప్పుడే పీక్స్‌కు తీసుకెళ్లింది. దర్శకుడు పి.ఎస్. మిత్రన్ -సర్దార్ 2-ను మొదటి భాగం కంటే రెట్టింపు బడ్జెట్ భారీ యాక్షన్ సన్నివేశాలతో తెరకెక్కిస్తున్నారు. -గూఢచారి-గా కార్తీ పర్ఫార్మెన్స్ ఈసారి మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని సమాచారం. -ధురందర్ 2- విజయం అందించిన ఊపుతో? తెలుగు పంపిణీదారులు కూడా -సర్దార్ 2- రైట్స్ కోసం భారీగా పోటీ పడుతున్నట్లు సమాచారం. స్పై జోనర్‌కు ఇప్పుడున్న డిమాండ్‌ను బట్టి చూస్తే? ఈ సినిమాకు తెలుగులో భారీ ఓపెనింగ్స్ రావడం ఖాయంగా కనిపిస్తోంది. అదే జరిగితే కొన్నాళ్ల పాటు సినిమా ఇండస్ట్రీలో స్పై సినిమాల హవానే నడుస్తుంది. ప్రేక్షకులు ఇంటెలిజెన్స్ ఆపరేషన్లు , అంతర్జాతీయ కుట్రల నేపథ్యంలో సాగే కథలను ఇష్టపడుతున్నారు. ఐరన్ వేడిగా ఉన్నప్పుడే దెబ్బ కొట్టాలన్న సామెతలా స్పై సినిమాల ఫీవర్ పీక్స్‌లో ఉన్నప్పుడే ఈ జానర్ చిత్రాలను చేసి కాసులు చేసుకోవచ్చు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965